విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 15 డిసెంబరు 2024 8 పేజీలు

గ్రామ కంఠాలపై సందిగ్ధం

- రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల చెలగాటం
- అనుభవ ఆస్తులపై ధ్రువీకరణ పత్రాల మంజూరులో నిర్లక్ష్యం
- ఇబ్బందుల్లో గ్రామీణులు

విశాలాంధ్ర బ్యూరో - ఏలూరు: ఏలూరు జిల్లాలో వందల మంది గ్రామ కంఠాలను తమ ఆస్తులుగా ధ్రువీకరించుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారు. గ్రామ కంఠాలపై అనుభవ ధ్రువీకరణ పత్రం మంజూరు చేసే విషయంలో అటు రెవెన్యూ శాఖ,ఇటు పంచాయతీరాజ్ అధికారులు దోబూచులాడుతున్నారు. దీనివల్ల గ్రామీణులు తాము అనుభవిస్తున్న గ్రామ కంఠాలపై హక్కులు పొందలేక అవసరాలకు ఉపయోగించుకోలేక సతమతమైపోతున్నారు.

రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల చెలగాటం

గ్రామ కంఠాలపై రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు దోబూచులాడుతున్నాయి. గ్రామ కంఠంపై ప్రభుత్వం స్పష్టమైన గజిట్ విడుదల చేసింది. గ్రామాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉన్న గ్రామ కంఠాలు ఎవరి అనుభవంలో ఉంటే వారికే హక్కులు ఉంటాయని హైకోర్టు పలుసార్లు ఉత్తర్వులు జారీ చేసింది.గ్రామ కంఠాలపై పలువురు ఇబ్బందులు సృష్టిస్తున్న కారణంగా బాధితులు హైకోర్టును ఆశ్రయించినప్పుడు గ్రామ కంఠాలపై హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. గ్రామాలలో ఎవరి అనుభవంలో ఉంటే వారు రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోవచ్చని, అందుకు గ్రామపంచాయతీ అధికారులు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. అయినా సరే ప్రభుత్వ అధికారులు ఈ విషయాలపై అనుభవదారులకు హక్కులు కల్పించే విషయంలో ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు. వాస్తవానికి గ్రామ కంఠాలపై పంచాయతీరాజ్‌శాఖ పరిధిలోని గ్రామపంచాయతీలకే సర్వహక్కులు ఉంటాయని ప్రభుత్వం తన గెజిట్‌లో కూడా స్పష్టం చేసింది. గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామ కంఠాలలో నిర్మించుకున్న ఇళ్లకు కొలతలు వేసి, ఆస్తి హక్కు కల్పించడం గ్రామపంచాయతీ బాధ్యతగా ఉంటోంది. నిర్మించుకున్న ఇంటి స్థాయిని బట్టి ఇంటి పన్ను విధించడం.. అసెస్మెంట్ నెంబర్లు కేటాయించ డం గ్రామపంచాయతీల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకే పూర్తిగా ఉన్నాయి.ఈ విషయంపై గత ప్రభుత్వం జీవో విడుదల చేసింది.ఆ జీవోలో రీ సర్వే ప్రక్రియలో భాగంగా గ్రామ కంఠాలపై రెవిన్యూ సిబ్బంది అనుభవదారులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని, పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీలు గ్రామ కంఠాలపై అనుభవ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వమని,ఆ బాధ్యత రెవెన్యూ వారిదేనని భీష్మించుకు కూర్చున్నారు. ఈ విషయంపై రెవెన్యూ శాఖ వద్దకు వెళ్తితే అదేదో రీసర్వేలో భాగంగా జరిగిన పనని.. సాధారణంగా గ్రామ కంఠాలపై హక్కు గ్రామ పంచాయతీలకే ఉంటుందని, తమకు ఈ విషయంపై క్లారిటీ ఉందని అధికారులు చెబుతున్నారు. గ్రామాలలో ఇళ్లకు పన్నులు నిర్ణయించేది,వసూలు చేసేది, పన్ను రసీదు మంజూరు చేసేది గ్రామపంచా యతీ కార్యదర్శులు అయినప్పుడు అనుభవంలో ఉన్న ఇళ్లకు తాము ఎలా ధృవీకరణ పత్రాలు ఇస్తామని రెవెన్యూ సిబ్బంది తెలుపుతున్నారు. అనుభవంలో ఉన్న ఇంటికి పన్ను విధించడం తమ బాధ్యత అని, ఆ ఇల్లు ఏ సర్వే నంబర్ లో ఉందో తేల్చడం రెవెన్యూ శాఖ పని అని పంచాయతీ కార్యదర్శులు తాజాగా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. గతంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనుభవ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసే గ్రామపంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారుల దెబ్బకు హడలెత్తుతున్నారనే విమర్శలు ఉన్నాయి.ఒకరి మీద ఒకరు నెట్టుకొని ▶మిగతా 2లో..

విలువైన విద్యుత్... వృథా కానివ్వద్దు

- కరెంట్ ఆదా చేద్దాం...
- భావితరాలకు భరోసానిద్దాం
- డిసెంబర్ 14 నుంచి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో - తూర్పుగోదావరి : విద్యుత్ విలువైందని.. దానిని వృధా కాకుండా కాపాడుకుందామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం స్థానిక వై జంక్షన్‌లో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ▶మిగతా 2లో..

రాజీమార్గం రాజమార్గం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఇన్సూరెన్స్, సివిల్ తగాదాలు, మోటారు వాహన ప్రమాదాల రాజీ పడతగ్గ క్రిమినల్ కేసుల పరిష్కారం లో రాజీ పడదగిన కేసుల పరిష్కారానికి చొరవ చూపేందుకు ముందస్తుగా సమావేశాలు నిర్వహించి, రాజీ మార్గం రాజ మార్గం గా అవగాహన కల్పించామని, ఆమేరకు అవార్డ్ ఉత్తర్వులు జారీ నేపథ్యంలో సహకారం అందించిన ఇన్సూరెన్స్ కంపెనీలు, న్యాయవాదులు, ఇతర శాఖల అధికారులు, తదితరుల భాగస్వామ్య పార్టీలు అభినందనీయులని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో ఈ ఏడాది 4 వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించి పలు కేసులు పరిష్కరించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ గౌరవ సుప్రీం కోర్టు వారి ఆదేశాలకు అనుగుణంగా వారి సూచనలు మేరకు రాజీ మార్గం ద్వారా కక్షి దారులకు సత్వర న్యాయం చేయాలనే లక్ష్యంతో పూర్వపు తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని నాలుగు రెవెన్యూ జిల్లాల పరిధిలో ఉన్న కోర్టుల్లో బెంచీలు ఏర్పాటు చేసి జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు - సివిల్ కేసులు -, ప్రీ లిటిగేషన్ కేసులు - ఉమ్మడి తూ.గో. జిల్లాలో పరిష్కారమైన మొత్తం కేసులకు చెందిన పరిహారం అవార్డు జారీ చేసినట్లు తెలిపారు. జాతీయ లోక్ అదాలత్, ప్రత్యేక లోక్అదాలత్ నిర్వహించడం ద్వారా కేసుల పరిష్కారం ద్వారా కక్షి దారులకు సత్వర న్యాయం జరిగేలా న్యాయ మూర్తులు, కోర్టులు పనిచేస్తాయని ▶మిగతా 2లో..

సీపీఐ నూరేళ్ల ఉత్సాహం ఉరకలేయాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లయిన సందర్భంగా ఆ ఉత్సాహంతో నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు,పార్టీ పురోభివృద్ధికి సైనికుల్లా ఉరకలేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. శనివారం జంగారెడ్డిగూడెం పార్టీ కార్యాలయంలో జంగారెడ్డిగూడెం మండల సీపీఐ కౌన్సిల్ సమావేశం మండల నాయకులు శాకా సురేష్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ 1925లో డిసెంబర్ 26 న కాన్పూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ పేదలు, బడుగు బలహీన వర్గాలు,కార్మికులు కర్షకుల కోసం ఆవిర్భవించిందని అన్నారు.ఈ నూరేళ్లలో అనేక కష్టాలు నష్టాలు ఆటుపోట్లు ఎదురయ్యాయని, సుదీర్ఘ పోరాటంలో ఎన్నో త్యాగాలు ఉన్నాయన్నారు. ఎన్నో పార్టీలు పుట్టుకొచ్చినప్పటికీ ప్రజల పక్షాన నిలబడిన పార్టీ సిపిఐ అని,పార్టీని లేకుండా చేద్దామని చూసినవారు కనుమరుగయ్యారని,కానీ నేటికీ ఎర్రజెండా రెపరెప లాడుతూనే ఉందన్నారు. ప్రజల తిరుగుబాటుతో శ్రీలంకలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిందని అదే పరిస్థితి భవిష్యత్తులో భారతదేశంలో రానుందన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని నినదించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఎందరో అమరవీరుల త్యాగఫలంతో భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టిందన్నారు. పార్టీ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంగా డిసెంబర్ 26 న వాడవాడల్లో సిపిఐ జెండాలు ఎగరాలని,పార్టీ పోరాటాన్ని త్యాగాలను ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు,సహాయ కార్యదర్శి కుంచె వసంతరావు,సీపీఐ జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్ , ద్వారకాతిరుమల మండల సిపిఐ కార్యదర్శి గొలిమే బాలయేసు, మండల కౌన్సిల్ సభ్యులు తాళ్లూరి నాగరాజు,ఎర్రగొర్ల సూర్యచంద్రం,బత్తిన అప్పలరాజు, పేరుబోయిన నాగేశ్వరరావు, చిలంతల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం : జిల్లాలో డిసెంబర్ 17 నుండి నిర్వహించనున్న ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. డిసెంబర్ 17 నుండి 20 వరకు మరల డిసెంబర్ 26 నుండి 28 వరకు వారం రోజులు పాటు ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక క్యాంపుల్లో 0 - 6 సంవత్సరం పిల్లలందరికీ కొత్త ఆధార్ కార్డు నమోదు, బయోమెట్రిక్ అప్డేట్, మెన్డేటరీ బయోమెట్రిక్ అప్డేట్లను చేయనున్నట్టు పేర్కొన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మొత్తం 90 ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు ▶మిగతా 2లో..

విస్సాకోడేరు గ్రామ ప్రతిష్టను దిగజారిస్తే ఊరుకోం : గ్రామ ప్రజలు

విశాలాంధ్ర- పాలకోడేరు : ప్రశాంతతకు మారు పేరైన విస్సాకోడేరు గ్రామ ప్రతిష్టతను దిగజారిస్తే సహించేది లేదని ముక్తకంఠంగా ఆ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వివరాల్లోకి వెళితే నిడమర్రు గ్రామానికి చెందిన సంకెళ్ల రాంబాబు నకిలీ విలేఖరిగా చలామణి అవుతూ సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని సేకరించి తమ గ్రామం పైన, తమ సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ పైన చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తమని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక శివాలయం వద్ద ఏర్పాటుచేసిన గ్రామ సభలో గత రెండు నెలల నుంచి సదరు సంకెళ్ల రాంబాబు చేస్తున్న ఆరోపణ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గాదం నానాజీ, డాక్టర్ పి.స్వర్ణలత, బొల్లం వెంకటేశ్వరరావు, కుసమే ప్రసాదు, సురేష్ తదితరులు మాట్లాడుతూ సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ తమ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, గ్రామస్తులకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండి అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై అవినీతి ఆరోపణ చేస్తున్న రాంబాబు పై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసామన్నారు.అవినీతికి పాల్పడినట్టు ఏమైనా ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్న రాంబాబు పై న్యాయ పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. గ్రామసభలో గోరగనమూడి, వేండ్ర, పాలకోడేరు సర్పంచులు గొట్టుముక్కల వెంకట శివరామరాజు, బీజేపీ మరియమ్మ, కడలి నాగేశ్వరి, మాజీ సర్పంచ్ పాపారావు, ఉప సర్పంచ్ పందుల నాగరాజు, ఎంపీటీసీలు బొల్లం గాంధీ, లక్ష్మీపతి, వార్డ్ మెంబర్లు సత్యనారాయణ, బాలాజీ, చంద్రబాబు, చందు, ఏడుకొండలు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

భీమవరం విచ్చేసిన యూత్ హాస్టల్స్ జాతీయ ఛైర్మన్, ప్రతినిధులు

విశాలాంధ్ర -భీమవరం: యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భీమవరం యూనిట్ 35వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించనున్న యూత్ హాస్టల్స్ జాతీయ సమ్మేళనానికి పది రాష్ట్రాల నుంచి అతిధులు, ప్రతి నిధులు శనివారం భీమవరం విచ్చేశారు.

ఈ సందర్భంగా వారు ఉభయగోదావరి జిల్లాల్లోని చారిత్రాత్మక ప్రదేశాలు, కట్టడాలను సందర్శించడానికి తరలి వెళ్ళారు. జెండా ఊపి పర్యాటక యాత్రను ప్రారంభించిన యూత్ హాస్టల్స్ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ సోమరాజు మాట్లాడుతూ యూత్ హాస్టల్స్ జాతీయ ఛైర్మన్ మనోజ్ జోహిరి, నేషనల్ వైస్ ఛైర్మన్ రబీ శంకర్ పాల్, ఇతర ప్రతినిధులు మాట్లాడుతూ మన ప్రాంతంలోని చారిత్రక సంపదను సందర్శించడానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో భీమవరం యూనిట్ అధ్యక్షులు చిలుకూరి నరసింహరాజు, కన్వీనర్ గన్నాబత్తుల శ్రీనివాస్, బ్రాండ్ అంబాసిడర్ చెరుకువాడ రంగసాయి, మట్లపూడి సత్యనారాయణ,నందమూరి రాజేష్, బొండా శ్రీరామ్, బోనం పాండురంగారావు తదితరులు మాట్లాడారు. ఆరేటి సత్యనారాయణ, జనపాటి మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం, పండుగ దినాలను మినహాయించాలి

విశాలాంధ్ర -భీమవరం: మార్చి15వ తేదీ నుంచి జరుగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యాశాఖ విడుదల చేసిన వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో ఆదివారం, పండుగ దినాలను కూడా చేర్చడంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.ప్రకాశం ,బి.వి.నారాయణ ఓ ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించడం ఎప్పటి నుంచో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. వారంలో ఒక్క రోజు అయినా విద్యార్థులకు విశ్రాంతి ఇవ్వకపోవడం వారిని మానసికంగా ఒత్తిడికి గురి చేయడం సరికాదని, ఆదివారం, పండుగ దినాల్లో ఉపాధ్యాయులు సూచనతో విద్యార్థులు ఇంటి వద్దనే చదువుకునే వెసులుబాటు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

క్యాంపులు

(1వ పేజీ తరువాయి)

చేసినట్టు తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీ కమిషనర్లు అంగన్వాడీ కేంద్రాలవారీగా షెడ్యూల్ తయారు చేసి ఆధార్ క్యాంప్ ల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రూరల్ మండలాలవారీగా ఆచంట -2, ఆకువీడు -2, అత్తిలి -3, భీమవరం -6, యలమంచిలి -4, గణపవరం -5, ఇరగవరం -3, కాళ్ల -4, మొగల్తూరు -4, నరసాపురం -3, పాలకొల్లు -4, పాలకోడేరు -3, పెంటపాడు - 2, పెనుగొండ -3, పెనుమంట్ర -3, పోడూరు - 4, తాడేపల్లిగూడెం -4, తణుకు -2, ఉండి -3, వీరవాసరం -4 గ్రామాలలో, పట్టణాల వారీగా భీమవరం -4, నరసాపురం -4, పాలకొల్లు -3, తాడేపల్లిగూడెం -3, తణుకు -6 వార్డులలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులను అంగన్వాడి కేంద్రములలో సద్వినియోగం చేసుకొని కొత్త ఆధార్ కార్డు నమోదులు, డేటా అప్డేట్ చేసుకోవలసినదిగా కలెక్టర్ సూచించారు.

రాజమార్గం

(1వ పేజీ తరువాయి)

డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి కే. ప్రకాష్ బాబు పేర్కొన్నారు.

ఈ జాతీయ లోక్ అదాలత్‌లో ఒకటవ అదనపు జడ్జి ఆర్. శివకుమార్, డిఎల్ఎస్ఎ కార్యదర్శి కె. ప్రకాష్ బాబు, రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వీరేంద్ర నాథ్, న్యాయ మూర్తులు , ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, కక్షిదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వృధా కానివ్వద్దు

(1వ పేజీ తరువాయి)

తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు జరగనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమాన్ని జెండాఊపి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభిం చారు. కార్యక్రమంలో కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ రూపొందించిన జాతీయ ఇంధన వారోత్సవాల పోస్టర్‌ను మంత్రి దుర్గేష్, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మనం విద్యుత్ వృధా చేస్తే భవిష్యత్ తరాలకు అంధకారాన్ని మిగిల్చిన వారమవుతామన్నారు. ఇంధన ప్రాముఖ్యతను, ఆదా చేయవలసిన విధానాలను మంత్రి దుర్గేష్ వివరించారు. ప్రతి ఒక్కరికి ఇంధనపొదుపుపై అవగాహన తప్పనిసరి అని తెలిపారు.

సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి బల్బులను వాడటమని తద్వారా 60 శాతంకు పైగా విద్యుత్ ఆదా చేద్దామని పిలుపునిచ్చారు. నేటి సత్సంకల్పమే రేపటి వెలుగుల సహకారం అని పేర్కొన్నారు. ప్రధానంగా ఎలక్ట్రిసిటీ, బొగ్గు, డీజిల్, పెట్రోల్ విషయంలో ప్రత్యామ్నాయం ఆలోచించాలన్నారు. క్రమంగా శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూనే సౌర శక్తిని వినియోగించుకునేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ఇంటిపై సోలార్ పలకల ఏర్పాటుతో ఎవరికి వారే విద్యుత్ తయారు చేసుకొని తద్వారా ఎలక్ట్రిసిటీ వాడకాన్ని తగ్గించాలి అని సూచించారు.

కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఇంధన పొదుపు మీద ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయవాడలో నిర్వహించిన సమావేశంలో విజన్ ఏ 2047 ను ప్రారంభించారని, ఇందుకు సంబంధించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు అమలులో భాగంగా పది సూత్రాల అంశాలను చక్కగా అర్థమయ్యే విధంగా విశిదీకరించినట్టు తెలిపారు.

భవిష్యత్తు అభివృద్ధిలో విద్యుత్ చాలా అవసరమని దానిని పొదుపు చేయడం ద్వారా అధిగమించవచ్చన్నారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ మాట్లాడుతూ భావితరాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపును ఆదా చేసి పునాదులు వేద్దాం అన్నారు.

సాంప్రదాయ బల్బులు స్థానంలో ఎల్ఈడి బల్బులు వాడి నేటి సత్ సంకల్పం రేపటి వెలుగులకు సహకారం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ, ఏపీ ఈపిఎంఇ ..ఎస్ఈ కే. తిలక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎన్. సామ్యూల్, వై. డేవిడ్, వై. నారాయణ అప్పారావు, డి.శ్రీధర్ వర్మ, విద్యుత్ శాఖ ఇంజనీర్లు ఉద్యోగులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సందిగ్ధం

(1వ పేజీ తరువాయి)

ఇద్దరు పేద ప్రజలతో ఆటలాడుతున్నారని వ్యాఖ్యానాలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో అనుభవ ధ్రువీకరణ పత్రాల సమస్య క్లిష్టంగా మారింది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయకపోతే రెవెన్యూ,పంచాయితీరాజ్ శాఖలు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, బాధితులు గగ్గోలు పెడుతున్నారు.

చుక్కలు చూపిస్తున్న అధికారులు

గ్రామ కంఠాలపై అనుభవ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసుకుని పల్లెల్లోని ఇళ్లను తమ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకుని రుణాలు తీసుకొని అప్పులు తీర్చుకోవాలని ఆలోచించు కునే వారికి సచివాలయ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. ప్రజల కష్టాలు చూసి కొందరు జాలిపడి సంతకాలు పెట్టినా అటువంటి వారిని పైఅధికారులు బెదిరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.సంతకాలు పెడితే ఉద్యోగాలు ఊడిపోతాయని హెచ్చరిస్తున్నారు.ఇలాంటి పరిస్థితులలో అమ్మ పెట్టక.. అడుక్కోనివ్వక...అనే రీతిలో సచివాలయ అధికారులు వ్యవహరిస్తుండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సచివాలయ సిబ్బంది సతాయింపుతో పలువురు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు ఏకరువు పెట్టుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గ్రామ కంఠాలపై అనుభవ ధృవీకరణ పత్రాల విషయంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు.

నేడు సబ్బి కనకారావుకు సన్మానం

విశాలాంధ్ర-కామవరపుకోట: ప్రముఖ సీనియర్ బుర్రకథ కళాకారుడు సబ్బి కనకారావుకు ఈ నెల 15న లక్కవరం శాఖా గ్రంథాలయంలో సన్మానం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్, సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సన్మాన సభకు కవులు, కళాకారులు, అభ్యుదయ వాదులు హాజరవుతారని, కళాభిమానులందరూ సన్మాన సభను జయప్రదం చేయాలని టీవీఎస్ రాజు కోరారు.

సెమీ క్రిస్మస్ వేడుక

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెం సి.ఎస్.ఐ సంస్థ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుక కన్నుల పండుగగా జరిగింది.స్థానిక పాస్టర్ జగన్మోహన్ రావు,ప్రత్యేక ప్రసంగీకులు పీటర్సన్

ఈ వేడుకలలో పాల్గొని క్రీస్తు సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గాన్ని అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్యాండిల్స్ వెలిగించారు. సంఘ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ భక్తి గీతాలు ఆలపించి,నృత్యాలు చేశారు.

ఇరిగేషన్ సమస్యలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం అసెంబ్లీ పరిధిలో అన్ని సాగునీటి సంఘాలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషకరమని ఇదే స్ఫూర్తితో రానున్న అన్ని ఎన్నికలలో కూటమి నాయకులు విజయం సాధిస్తూ ముందుకు సాగాలని టిడిపి పొలిట్

బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరం మండలం చినఅమీరం సాగునీటి సంఘ ఎన్నికల్లో ఏకగ్రీవంగా విజయం సాధించిన సాగునీటి సంఘ సభ్యులు శనివారం తోటను మర్యాదపూరకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె సాగునీటి సంఘ కార్యవర్గ సభ్యులను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో చినఅమీరం గ్రామ మాజీ సర్పంచ్ బుద్దరాజు శ్రీనివాసరాజు, సాగునీటి సంఘ నూతన కార్యవర్గ అధ్యక్షుడు గొట్టుముక్కల మురళీ కృష్ణంరాజు, ఉపాధ్యక్షుడు కోళ్ల సీతారాం, కార్యవర్గ సభ్యులు నెల్లి ప్రదీప్ కుమార్, అల్లూరి శ్రీహరి రాజు, గద్దె అనిల్ కుమార్, వత్సవాయి భాస్కర రాజు, గుడిమెట్ల బాలగణపతి, నీలకంఠేశ్వరరావు, దాసరి వెంకన్న, వేగేశ్న వంశీకృష్ణ, బోణం నాగ వెంకట రమేష్ వత్సవాయి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

గురుమూర్తికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర -ముదినేపల్లి : రాష్ట్ర గౌడ కార్పోరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తిని ముదినేపల్లి ఎన్డీఏ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. విజయవాడలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం అనంతరం ముదినేపల్లి మండలం శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వర

రావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కొత్త నాగేంద్రబాబు, కేడీసీసీ మాజీ డైరెక్టర్ బొర్రా చలమయ్య, వంగపండు నాగవెంకటకుమార్ ప్రమాణ స్వీకారోత్సవంలో గురుమూర్తిని శాలువాలతో సత్కరించి మెమొంటో బహుకరించారు.

జర్నలిస్టులపై దాడులకు నిరసనగా ఏపీయూడబ్ల్యూజే ఆందోళన

విశాలాంధ్ర -భీమవరం టౌన్: ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులపై జరిగిన దాడులను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఏపీయూడబ్ల్యుజె) ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మీడియాపై దాడులను నిరసిస్తూ భీమవరంలో జిల్లా ఎస్.పి. కార్యాలయంవద్ద నిరసన తెలిపారు. పాత్రికేయులపై ఇటువంటి దాడులు జరగడం ఆందోళన కలిగిస్తుందని రిపోర్టర్లు,తమ విధి నిర్వహణ నిమిత్తం వెళ్లినప్పుడు వారిపై దాడిచేసి గాయపర్చడం దారుణమని ఏపీయూడబ్ల్యూజే ఆందోళన వ్యక్తం చేసింది. కడప జిల్లా వేముల సాక్షి విలేకరిపై కొందరు అక్రమంగా దాడిచేసి గాయపరిచారని, న్యూస్ కవరేజి కోసం వెళ్ళిన హైదరాబాదు టివి-9 రిపోర్టరుపై సినీనటుడు మోహన్‌బాబు దారుణంగా దాడిచేసి అతనిని తీవ్రంగా గాయపరిచిన సంఘటన ఖండిస్తూ జిల్లా అదనపు ఎస్.పి. వి. భీమారావుకు వినతిపత్రం సమర్పించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు వి. సాయిబాబా మాట్లాడుతూ ఈ రెండు సంఘటనలు పత్రికా స్వేచ్ఛకు అవరోధం కల్పించేవిగా వున్నాయన్నారు. బాధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భీమవరం ఏరియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కేవీ ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన మీడియా స్వేచ్ఛకు ఇటువంటి సంఘటనలు భంగం కలిగిస్తున్నాయని,ఇటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షుడు బి.రామాంజనేయులు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా దాడికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు టీవీ9 శ్రీనివాస్, ఏబీఎన్ వర్మ, వి.లింగమూర్తి, కేవిస్ ఆర్ కే గోపాలకృష్ణ ,గొల్ల రవిబాబు, విశాలాంధ్ర విలేకరి చినబాబు, బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శత వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -భీమవరం: ఈనెల 26వ తేదీ నుండి ప్రారంభం కానున్న సీపీఐ శత వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ రూరల్ మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ పిలుపునిచ్చారు.

భీమవరం రూరల్ మండల సీపీఐ సమితి సమావేశం తిరుమాని కామేశ్వర అధ్యక్షతన కొత్తపూసలమర్రులో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం దళితుల కోసం కార్మిక కర్షకుల కోసం శక్తివంచన లేకుండా వందేళ్లుగా ప్రజలకు సేవలు అందిస్తుందని గుర్తు చేశారు. పారిశ్రామికాభివృద్ధికి, కార్మిక కర్షక మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలాభివృద్ధికి ఎంతో శ్రమించిందన్నారు. పోరు బాటలో ఉద్యమిస్తూ శత వసంతంలోకి అడుగిడుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఈ పార్టీని కాపాడుకోవడం కోసం శ్రామిక వర్గం అంత నిరంతరం పనిచేయవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈనెల 26వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శాఖల్లో ఘనంగా జండాలు ఎగరవేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిడి నాగరాజు, తిరుమాని గోవిందు, నాగిడి గోపి, నాగిడి సత్యనారాయణ, మోకా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు శ్మశాన వాటికలు కేటాయించాలి

డిహెచ్‌పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్

విశాలాంధ్ర - పెంటపాడు : భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సం.లు గడిచినా నేటికీ దళితులకు భూములు, ఆఖరికి చనిపోయిన తరవాత పూడ్చడానికి కనీసం 6 అడుగుల స్మశాన వాటికలు కూడా చాలా గ్రామాలలో లేవని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి కళింగ లక్ష్మణరావు శనివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అందరితో పాటుగా సమానంగా ఇదే దేశంలో పుట్టి, పెరిగినా దళితులకు స్మశాన వాటికలు లేవని,కొన్ని చోట్ల ఉన్నా,అవసరానికి సరిపడా శ్మశాన వాటిక స్థలాలు లేవని అన్నారు. పాత సమాధులనే తవ్వుకుని తిరిగి ఖననం చేసుకోవలసిన దుర్భర పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల స్మశాన వాటికలకు, భూముల పంపిణీకి సంబం ధించిన అన్ని చట్టాలు ఉన్నప్పటికీ అవి చిత్తు కాగితాలికే పరిమితమైందని విమర్శిం చారు. కనీసం మరణించాకైనా మనశ్శాంతి కరువైందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చాలా గ్రామాల్లో దళితులు చని పోయాక ఎక్కడ పూడ్చిపెట్టాలో తెలియక అయోమయంలో ఎన్నో గొడవలు, ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్నారని, ఒక పక్క ప్రాణం పోయిందని బాధపడాలో, మరో పక్క చనిపోయిన వ్యక్తిని ఎక్కడ ఖననం చేయాలో తెలియక బాధపడలో తెలియని దుస్థితిలో దళితులు ఉన్నారని అన్నారు. ప్రభుత్వాలు దయచేసి ఈ రెవెన్యూ సదస్సులలో దళితుల స్మశాన వాటికల విషయంలో కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలని, ప్రతీ గ్రామానికి స్మశాన వాటిక ఉన్నచోట ఆక్రమణకు గురికాకుండా చూడాలని, అసలు స్మశాన వాటికే లేని గ్రామాలకు కొత్త స్మశాన వాటిక స్థలాలను కేటాయించాలని ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

బాధరాల నీటి సంఘం ఉపాధ్యక్ష ఎన్నిక వాయిదా

విశాలాంధ్ర-లింగపాలెం: బాధరాల పెద్ద చెరువు సాగునీటి సంఘంలోని ఉపాధ్యక్ష పదవికి జరిగే ఎన్నిక నిలిపివేసినట్లు తహసిల్దార్ నజీమ్ తెలిపారు. సాంకేతిక కారణాల దృష్ట్యా ఎన్నికలను నిలపాల్సి వచ్చిందని ఈయన వెల్లడించారు.

తదుపరి ఉత్తర్వులు వచ్చాక ఎన్నిక నిర్వహిస్తామని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ సాగునీటి సంఘానికి అధ్యక్షునిగా బి. వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

పచ్చదనానికి పెద్ద పీట

విశాలాంధ్ర - ఉంగుటూరు: అది ఓ మండల విద్యాధికారి కార్యాలయం. అలనాడు సాదాసీదాగా ఉండేది. కానీ నేడు చూస్తే వివిధ పూలమొక్కలు చూపరులను కట్టి పడేస్తున్నాయి. ఆ పూల మొక్కల చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు. ఈ ముచ్చటైన దృశ్యాన్ని మనం ఉంగుటూరు మండల కేంద్రం లోని మండల విద్యాధికారి కార్యాలయం ప్రాంగణంలో చూడగలం. ఉంగుటూరు ఎంఈఓ కార్యాలయ అధికారుల ప్రోత్సాహంతో ఇది సాధ్యం అయ్యింది. ముచ్చటగా, ఆదర్శ నీయంగా మొక్కలను పెంచుతూ, వారంతా పచ్చదనం వికసింప చేస్తున్న తీరు అభినందనీయం.

దివ్యాంగులకు వితరణ

విశాలాంధ్ర -భీమడోలు: మండలంలోని గుండుగొలను గ్రామంలో శ్రీవిఘ్నేశ్వర దివ్యాంగుల సేవాసమితి భవనంలో శనివారం దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన 60మంది దివ్యాంగులకు దాత దాట్ల రామకృష్ణంరాజు ఆర్థిక సాయంతో సన్నబియ్యం, పండ్లు, 200మంది స్థానికులకు అన్నసమారాధన నిర్వహించారు. సేవాసమితి సభ్యులను దాతను సత్కరించారు. దాతల సహకారంతోనే తమ సంస్థ దివ్యాంగులకు వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పేరిచర్ల శ్యామలరాజు, గేదెల శ్రీను, అరసంకెల సోములు, రావి గంగరాజు, నంబూరి సుబ్బారాజు, ఇందుకూరి రామరాజు, నంబూరి హరిరాజు, నడింపల్లి శ్రీనివాసరాజు, పొత్తూరి రామరాజు, పాకలపాటి రామారాజు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

జువ్వలపాలెంలో ఇంధన పొదుపు వారోత్సవాలు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : జాతీయ ఇందన పొదుపు వారోత్సవాలు లో భాగంగా శనివారం తాడేపల్లిగూడెం లో జువ్వలపాలెం లో డివిజన్ డివిజన్ కార్యాలయం వద్ద ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింహారావు ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొని నినాదాలు చేసారు .ఈ కార్యక్రమంలో టౌన్ ఏడి.ఈ.గంగాధర్, రూరల్ ఏ. డి. ఈ. రామకృష్ణ, పెంటపాడు మండల ఏఈ పెద్దిరాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. మండలంలో 20 నీటి సంఘాలకు జరిగిన ఎన్నికలలో 132 మంది సభ్యులను, ప్రతి సంఘంలో అధ్యక్ష,,ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతిష్టాత్మకమైన ధర్మాజీగూడెం పాలవాగు సప్లై ఛానల్

సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా మోరంపూడి ప్రసాద్, బోగోలు పెద్ద చెరువు నీటిసంఘ అధ్యక్షులుగా ఉల్లిపాయల వెంకట సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తహసిల్దార్ నజీమ్ తెలిపారు.సాగునీటి సంఘాల పరిధి లోని రైతులంతా సమన్వయంగా వ్యవహరించటం వల్ల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయని తహసిల్దార్ పేర్కొన్నారు.

పెదపాడు: పెదపాడు మండలం కొనికి గ్రామ సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.స్థానిక కమ్యూనిటీ హాలులో శనివారం ఉదయం ఏడు గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. 854మంది రైతులు

ఓటర్లుగా నమోదయ్యారు. వీరిలో 12 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఈ కమిటీ సభ్యులు అందరూ కలిసి కొనికి గ్రామ సాగునీటి సంఘం అధ్యక్షులుగా పిడుగు రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా బలే రంగబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారిగా సిడిపిఓ కే విజయలక్ష్మి, సహాయ ఎన్నికల అధికారిగా షేక్ భాషా రతుల్లా లు వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన కొనికి గ్రామ సాగునీటి సంఘం అధ్యక్షులు పిడుగు రామకృష్ణ, ఉపాధ్యక్షులు బలే రంగబాబులకు గ్రామ సర్పంచ్ పొట్లూరి యుగంధర్,ఉప సర్పంచ్ వేగేశ్న సింగరాజు,గ్రామ పెద్దలు గంపా వంశీకృష్ణ, జయమంగళ నర్సయ్య,ముంగర రామకృష్ణ, గంటసాల సుబ్బరాజు, మోరు దశరథ్ తదితరులు అభినందనలు తెలిపారు.

తాడేపల్లిగూడెం: నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నియోజకవర్గంలో శనివారం 21 చోట్ల నీటివినియోగదారుల సంఘం ఎన్నికలు జరిగాయి. కూటమి ప్రభుత్వంలో ఉన్న జనసేన,

టిడిపి, బిజెపి అభ్యర్థులు అన్నిచోట్ల ఏకగ్రీవంగా ఎన్నికవడం విశేషం. అధ్యక్ష ,ఉపాధ్యక్ష, కమిటీ సభ్యులుగా కూటమి పార్టీలో నుండి సర్దుబాట్లు జరిగాయి .ఎన్నికలకు వైసీపీ దూరంగా ఉంది. గత వైసిపి ప్రభుత్వంలో ఎప్పుడు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు జరగలేదు. జగన్నాధపురం గ్రామం నీటి సంఘం కొత్త చెరువు అధ్యకుడిగా సిద్దిన అప్పారావు ,ఉపాధ్యకులుగా గెడ్డం విమల, మెంబెర్స్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెంటపాడు మండలంలో 7 చోట్ల ఏకగ్రీవం అయ్యాయి. మండల పార్టీ అధ్యక్షులు పుల్లా బాబి, కిలపర్తి వెంకట్రావు, దత్తు ప్రసాద్ ,అడపా ప్రసాదు, మైలవరపు రాజేంద్రప్రసాద్, దాసరి అప్పన్న పర్యవేక్షణలో నీటి సంఘ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

ఉంగుటూరు : ఉంగుటూరు గ్రామంలో సాగు నీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నీటి సంఘం అధ్యక్షుడిగా రెడ్డి శివప్రసాద్, ఉపాధ్యక్షులుగా కొమ్మన

ఆదినారాయణ, టీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన సభ్యులుగా ఎన్నికైన వారిని పలువురు పూల మాలలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

టి నరసాపురం: మండలంలో నాలుగు సాగు నీటి సంఘాలకు అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తహశీల్దార్ టిఎస్ సాయి బాబా శనివారం ఒక ప్రకటనలో

తెలిపారు. టి నరసా పురం నందమూరి విద్యాసాగర్ చెరువు అధ్యక్షులుగా కొనకళ్ళ మోహన్ కుమార్, మక్కినవారి గూడెం జమ్మి చెరువు అధ్యక్షులుగా దామిశెట్టి కేశవ రావు, తిరుమలదేవిపేట లక్ష్మీ నరశింహ సాగర్ చెరువు అధ్యక్షు లుగా గండబోయిన అప్పల నారాయణ ,అప్పలరాజు గూడెం, అప్పలరాజు చెరువు అధ్యక్షులుగా తాళ్ళ దుర్గా రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఎన్నికైన అధ్యక్షులను పలువురు అభినందించారు.

పోలవరం : పోలవరంలో కొత్తూరు ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షులుగా పాదం ప్రసాదును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పోలవరం సిపిఐ మండల కార్యదర్శి

జల్లేపల్లి వెంకట నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు ఆయకట్టు చెరువు కింద సుమారు 3 వేల ఎకరాల పంట పొలాలు ఉన్నాయని వాటికి నీటి ఎద్దడి లేకుండా చూడవలసిన బాధ్యత అధ్యక్షులు, కమిటీపై ఉందన్నారు. కొత్తూరు చెరువు పూడిక తీత పనులు చేపట్టాలని సూచించారు. ఈ పదవి రావడానికి కూటమి నాయకుడు కూడా సహకరించారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

మెంబర్లుగా గడుసుల కృష్ణ, కామిశెట్టి పబ్జి, అల్లిమిల్లి నారాయణ, కొత్తుల బాలాజీ, యామల వీరభద్రరావు ను రైతులు ఎన్నుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల ప్రసాదు, గుణపర్తి చిన్ని, కుంచె దొరబాబు,తదితరులు పాల్గొన్నారు.

కలిదిండి : నీటి సంఘం అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు టిడిపి అధ్యక్షులు పోకల జోగిరాజు తెలిపారు. శనివారం మండలంలో 12 నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎన్నికలు జరగగా కూటమి అభ్యర్థులు నామినేషన్ వేసి ఏకగ్రీవంగా ఎంపికయ్యారన్నారు. తాడినాడ నీటి సంఘం అధ్యక్షుడు నంబూరు లచ్చిరాజు, ఉపాధ్యక్షుడుగా సొర రాజేంద్రప్రసాద్, వేమవరపాడు నీటి సంఘం అధ్యక్షుడు బోడావుల వసంతరావు ఉపాధ్యక్షుడు చెన్నం శెట్టి శ్రీనివాసరావు,సాన రుద్రవరం నీటి సంఘం అధ్యక్షుడు నున్న కృష్ణ బాబు, ఉపాధ్యక్షుడు మారగాని రామచంద్రరావు, పోతుమర్రు నీటి సంఘం అధ్యక్షుడు పడమటి రాముడు, ఉపాధ్యక్షుడు గొర్ల వెంకట సత్యనారాయణ, కోరుకొల్లు నీటి సంఘం అధ్యక్షుడు కేశిరెడ్డి బలరాం, ఉపాధ్యక్షుడు తోట శ్రీరామచంద్రమూర్తి, పడమటి పాలెం నీటి సంఘం అధ్యక్షుడు కనగాల మోహన్ రావు, ఉపాధ్యక్షుడు పెరవల శ్రీహరి, కలిదిండి నీటి సంఘం అధ్యక్షుడు పెట్టేటి వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బత్తిన ఆంజనేయరాజు, కొండంగి నీటి సంఘం అధ్యక్షుడు ఇమ్మానేని. చంద్రశేఖర్ ఉపాధ్యక్షుడు బత్తిన పూర్ణచంద్రరావు, మట్టగుంట నీటి సంఘం అధ్యక్షుడు నాగిడి వీరబ్రహ్మం, ఉపాధ్యక్షుడు దున్న వెంకటేశ్వర్లు, భాస్కరరావుపేట నీటి సంఘం అధ్యక్షుడు మంతెన సుబ్బరాజు, ఉపాధ్యక్షుడు పోత్రు విజయకుమార్, మూలలంక నీటి సంఘం అధ్యక్షుడు పెనుమత్స. సూర్యనారాయణ రాజు, ఉపాధ్యక్షుడు కేత రామచంద్రరావు,పెదలంక నీటి సంఘం అధ్యక్షుడు ముద్దం భోగేశ్వరరావు, ఉపాధ్యక్షుడుగా నడకుదుటి ప్రసాదరావు ఎంపికైనట్లు తెలిపారు.

భీమడోలు : భీమడోలు మండలంలో సాగునీటి సంఘాల అధ్యక్షుల ఎన్నిక శనివారం జరిగింది. భీమడోలు కే.వెంకటేశ్వరరావు, గుండుగొలను డీ.నాగేశ్వరరావు, పూళ్ల జి.వెంకటలక్ష్మణ్, ఆగడాలలంక గోలి రామారావు, అంబరుపేట ఏ.శ్రీనివాసరావు, చెట్టున్నపాడు

ఆర్.రామకృష్ణరాజు, అంబరుపేట (ఎర్రచెర్వు), డి.వెంకటేశ్వరరావు, అంబరుపేట(రెడ్డికుంట చెరువు). కే.వెంకట నరసమ్మ, దుద్దేపూడి(మంగళకర్ర చెరువు) ఎన్.వెంకట రామారావు, దుద్దెపూడి(కొత్తచెరువు) ఎన్. కార్తీక్ రవితేజ, పోలసానిపల్లి (ఎర్రచెర్వు) వి.ఏడుకొండలు ఎన్నికయ్యారు.

మండవల్లి: మండల పరిధిలోని పది నీటి సంఘాల ఎన్నికల నేపథ్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. లింగాల నీటి సంఘం అధ్యక్షులుగా

నారగాని వీర వెంకట నాగేశ్వరరావు, గన్నవరం నీటి సంఘం అధ్యక్షులుగా కూనపురెడ్డి వెంకట బాల కోటేశ్వరరావు, ఉనికిలి నీటి సంఘం అధ్యక్షులుగా చదలవాడ శ్రీమన్నారాయణ,పుట్లచెరువు నీటి సంఘం అధ్యక్షులుగా గంధం శ్రీనివాసరావు, నుచ్చుమిల్లి నీటి సంఘం అధ్యక్షులుగా అగస్తి మోహనరావు, పులపర్రు నీటి సంఘం అధ్యక్షులుగా కాట్రగడ్డ శంకర్ రావు,కానుకొల్లు నీటి సంఘం అధ్యక్షులుగా కుందేటి సత్యనారాయణ, పెరిగేగూడెం నీటి సంఘం అధ్యక్షులుగా ఎలికే రాంబాబు,భైరవపట్నం నీటి సంఘం అధ్యక్షులుగా బొల్లంపల్లి కృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో ఎన్నికైన పది నీటి సంఘం అధ్యక్షులు మండల ఎన్డీఏ నాయకులు చాపరాల దుర్గాప్రసాద్ ను కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. దీంతో వీరందరికీ ఎలక్షన్ అధికారులైన తాహసిల్దార్,ఎంపీడీవో,ఇరిగేషన్ ఏఈ తదితరులు ఆయా పోలింగ్ కేంద్రాలలో ధ్రువీకరణ పత్రాలు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలు పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర-కాళ్ళ: సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణను జిల్లా జాయిట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి పర్యవేక్షించారు. శనివారం కాళ్ల మండలంలోని సీసాలి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సాగునీటి సంఘాల ఎన్నికల కేంద్రాన్ని జిల్లా జాయిట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పూర్తిచేయాలని, అలసత్వం వహించరాదన్నారు. ఈ సందర్భంలో తహసిల్దార్ జి.సుందర్ సింగ్, ఇరిగేషన్ డి ఈ పి ఎల్ వి వి.సత్యనారాయణమూర్తి, ఆర్ ఐ కె .లక్ష్మీ కిరణ్, తదితరులు ఉన్నారు.

సీఎం రాక ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-పోలవరం: పోలవరం ప్రాజెక్ట్‌ను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సందర్శించనున్న నేపథ్యంలో జిల్లా అధికారులు శని వారం ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ప్రాజెక్టును సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. సిఎం పర్య టించే ప్రాంతాల్లో చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) సిబ్బందికి సూచనలు ఇచ్చారు. సి ఎం పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. హెలిప్యాడ్ నుంచి సిఎం పర్యటించే ప్రాంతాలను పరిశీలించటంతో పాటు కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో పాటు స్థానిక అధికారులు, ఎంఈఐఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - రాజమండ్రి : టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకేఎం) "సెడాన్ టు ది కోర్"గా రూపొందించబడిన పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాన్ని శుక్రవారం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా టొయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రాంతీయ ప్రతినిధి శబరి మనోహర్ మాట్లాడుతూ కార్బన్ న్యూట్రల్ లక్ష్యాలను సాధించడంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనం అధునాతన 5వ తరం హైబ్రిడ్ టెక్నాలజీని కలిగి ఉందన్నారు. ఈ కొత్త మోడల్ అత్యాధునికమైన సేఫ్టీ ఫీచర్లు, మెరుగైన ఎక్స్‌టీరియర్స్ ఇంటీరియర్‌లు, సౌకర్యవంతమైన సాంకేతికత అనుసంధానితతో సాటిలేని అధునాతనతను తెస్తుందన్నారు. తద్వారా ఆల్-న్యూ క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనం వినియోగదారుల అంచనాలను మించిన అనుభవాలను అందిస్తుందన్నారు. పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ విద్యుత్ వాహనంలో సమర్థవంతమైన 2.5 లీటర్ డైనమిక్ ఫోర్స్ ఇంజిన్ వుందని, ఇది 3200 ఆర్ పి యం వద్ద 221 ఎన్.ఎం టార్క్‌ను అందిస్తుందన్నారు. ఎలక్ట్రానిక్‌గా నియంత్రిత నిరంతర వేరియబుల్ ట్రాన్స్‌మిషన్ (ఈ సివిటి)తో జత చేయబడిన ఈ వాహనం మృదువైన డైనమిక్ డ్రైవింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తుందని చెప్పారు.

ఎమ్మెల్యే నల్లమిల్లికి జనసేనుల అభినందనలు

విశాలాంధ్ర - అనపర్తి : నీటి సంఘం ఎన్నికల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జనసేనకు నియోజక వర్గంలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం పట్ల నియోజక వర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు హర్షం వ్యక్తం చేశారు. శనివారం రావాడ నాగు మాట్లాడుతూ నీటి సంఘం అధ్యక్ష, ఉపా ధ్యక్ష, సభ్యులుగా పలు గ్రామాల్లో జనసేన నేతలకు అవకాశం కల్పిస్తూ సమ గౌరవం, ప్రాధాన్యత ఇచ్చిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ప్రోత్సహించిన జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన నీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులకు నాగు శుభాకాంక్షలు తెలిపారు.

అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - దేవరపల్లి : మానవాళి మనుగడకు క్రీస్తు బోధనలు ఎంతో దోహదపడతాయని గోపాల పురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు పేర్కొన్నారు. దేవరపల్లి మండలం కృష్ణం పాలెంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో సువర్ణ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జువ్వల శ్యాంసుందర్ డేవిడ్ ఫ్రాన్సిస్ అధ్యక్షతన రాజాఓని వసంతాడ ఆనంద స్వరూప్ వృద్ధాశ్రమం ఆశ్రమం నిర్వాహకులు జి శ్యామలాదేవి వెంకటేశ్వ రరావు గుదే సుబ్బారావు జనసేన నాయకులు మాధవరపు వెంకటేశ్వరరావు పశువులేటి శివ నాగప్రసాద్ జాజిమొగ్గల శ్రీను పాల్గొన్నారు. అనంతరం అతిథులను సమస్త చైర్పర్సన్ గుదే శ్యామలాదేవి ఘనంగా సత్కరించి జ్ఞాపకలను అందజేశారు . అలాగే క్రిస్మస్ కేకును కట్ చేసి అందజేశారు

నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

- మొదటిసారి రఘుదేవపురం గ్రామానికి చైర్మన్ పదవి

విశాలాంధ్ర - సీతానగరం: ఏకగ్రీవంగా ముగిసిన నీటి సంఘాల ఎన్నికలు. మండలంలో శనివారం ఉదయం 8గంటల నుండి ఐదు పోలింగ్ కేంద్రాల ద్వారా నీటి సంఘాల ఎన్నికలను అధికా రులు ప్రారంభించారు. అయితే దీనిలో 4 తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం, 1 పుష్కర ఎత్తిపోతల పథకానికి ఎన్నికల జరపడానికి ఏర్పాట్లు చేయగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రెసిడెంట్‌లను ఏకగ్రీవంగా రైతులు ఎన్నుకొన్నారు. ఈ ఎన్నికలో తొర్రిగడ్డ ఎత్తిపోతల క్రింద రఘుదేవపురం 6 నంబర్లకు ప్రెసిడెంట్ వేగి శ్రీనివాస రావు, వైస్ ప్రెసిడెంట్ వాకాటి నాగమణి, చినకొండేపూడి 6 నంబర్లకు ప్రెసిడెంట్ కొనే శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఉండవల్లి వీరవెంకట్రావు, పురుషోత్తపట్నం 6 నెంబర్లు, ప్రెసిడెంట్ శ్రీమందపాటి జగపతి రామ కృష్ణ రాజు, వైస్ ప్రెసిడెంట్ వేములపల్లి శ్రీనివాసరావు, మునికూడలి 6 నెంబర్లు, ప్రెసిడెంట్ నిడద వోలు మంగతాయారు, వైస్ ప్రెసిడెంట్ కాట్రగడ్డ రామారావు చౌదరి, పుష్కర ఎత్తిపోతల పథకం నాగంపల్లి 6 నెంబర్లు ప్రెసిడెంట్ ముంద్రు ఫణి రాజా, వైస్ ప్రెసిడెంట్ వరదా సత్యనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం చైర్మన్ గా మొదటిసారి రఘుదేవపురం గ్రామానికి చెందిన వేగి శ్రీనివాస రావును ఎన్నిక చేశారు. డిసెంబర్ 20వ తేదీన రైతుల సమక్షంలో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. చైర్మన్ శ్రీనివాసరావుకు మం డల, రైతులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ శివరామకృష్ణ, అర్ ఐ నవీన్, వీఆర్ఓలు, ఎన్నికలసిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ వార్షికోత్సవం

- హాజరు కానున్న మంత్రి దుర్గేష్

విశాలాంధ్ర - రాజమండ్రి రూరల్ : గోదావరి జిల్లాలో ప్రముఖంగా మారిన సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల15 న తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రం వేదికగా శ్రోతలను అలరించ నుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా రాష్ట్ర టూరిజం సినీ ఫోటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం కాకి నాడ ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ తదితర ప్రముఖులు హాజరు కానున్నారు. వివిధ వృత్తుల హోదాలలో ఉన్న కళాకారులు సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీగా (ఎస్ఎఫ్ఎస్) ఏర్పడి ఏడు వసంతాలు పూర్తి చేసుకుంది. ప్రతి ఏటా వార్షికోత్సవం రోజున సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ దుమ్ము రేపే విధంగా కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ నుంచి ప్రముఖ గాయకులు షేక్ నజీరుద్దీన్, శ్రీ కీర్తి, గారపాటి సుధీర్, సందీప్ సోదరులు, శ్రీ లక్ష్మీ ఇంకా మరి ఎందరో గాయనీగాయకులు ఆనం కళా కేంద్రం లో శ్రోతలను అలరించనున్నారు. ఈ సొసైటీ ఏర్పడినప్పటి నుండి వార్షికోత్సవం కాకుండా మధు మాసం పేరిట ఎన్నో వందల కార్యక్రమాలు నిర్వహించడం తో పాటు తమ సేవా కార్యక్రమాలను విస్తరించింది. వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షులు ఆదిమూలం సాయిబాబా, కార్యదర్శి మట్టా విజయేశ్వర్ అయ్యన్న, సొసైటీ ఆర్గనైజర్స్ సదాశివుని సురేష్ కుమార్, విస్సాప్రగడ కిరణ్, ఏరుకొండ వెంకటేష్ తదితరులు పిలుపునిచ్చారు.

సాగునీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర - గోపాలపురం : మండలంలో సాగు నీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగినట్లు తహశీల్దార్ అజయ్‌బాబు తెలిపారు. రెవెన్యూ శాఖ, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు.మండలంలో పలు గ్రామాల్లో గల 11 చెరువులు సంబంధించి ప్రెసిడెంట్లను, వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకున్నారు. మండలంలోని కరిచర్లగూడెం సప్లై ఛానల్ సిస్టం కు ప్రెసిడెంట్‌గా కోడూరి రఘురాం, వైస్ ప్రెసిడెంట్‌గా వేముల దుర్గ, భీమోలు -1 పెద్ద చెరువుకు ప్రెసిడెంట్ గా వింటి వేగేంద్ర ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గా తిరుమలనాధుని నరసింహ ప్రసాదరావు, గోపాలపురం బుల్లెల చెరువుకు ప్రెసిడెంట్ గా కుందుల నారాయణరావు, వైస్ ప్రెసిడెంట్ గా మరీదు మునేశ్వర రావు, నందిగూడెం తుమ్మి చెరువు కు ప్రెసిడెంట్ గా గురజాల దుర్గారావు, వైస్ ప్రెసిడెంట్ గా దాసరి వెంకట నరయణ, గుడ్డిగూడెం మంగయ్య చెరువుకు ప్రెసిడెంట్ గా గంధ్రోతు రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్‌గా కనుమూరి సత్యనారాయణ రాజు, భీమోలు-2 కొత్త చెరువుకు కోడి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్‌గా గంధ్రోతు వెంకటేశ్వరరావు, కరిచర్లగూడెం జగ్గయ్య చెరువుకు ప్రెసిడెంట్ గా వేముల కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్‌గా బల్లె ప్రమీల, గంగోలు సాగిపాడు సప్లై ఛానల్‌కు ప్రెసిడెంట్ గా మండలకి నాగ వెంకట రామణ మూర్తి, వైస్ ప్రెసిడెంట్‌గా మేణి బాలయోగి, రాంపాలెం బాలంకా చెరువుకు ప్రెసిడెంట్‌గా ఏసులంక సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్‌గా బచ్చల లక్ష్మణరావు, కొవ్వూరుపాడు-1 కొండయ్య చెరువుకు ప్రెసిడెంట్‌గా పసుపులేటి వీరస్వామి, వైస్ ప్రెసిడెంట్ గా ఆచంట బ్రహ్మారావు కొవ్వూరు పాడు-2 వెంకన్న చెరువుకు ప్రెసిడెంట్‌గా మింటి శ్రీనివాస, వైస్ ప్రెసిడెంట్‌గా సంసాని సత్యనారాయణను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

శిల్పారామం కళలకు పెదపీట

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ శిల్పారామంకు ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన శిల్ప రామం సీఈఓ స్వామి నాయుడు, శిల్పారామం చైర్ పర్సన్ ముంజులరెడ్డి సందర్శించి చాలా అందంగా ఉంది అని చెప్పారు. త్వరలో సంక్రాతి కల్లా వాటర్ పార్క్ సందర్శకులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. శిల్పారామంకు మరింత అభివృద్ధి మరియు సూచనలు ఇంచార్జ్ ఏఓసి మోహన్ తేజకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్వామినాయుడు (జజూ) మంజుల రెడ్డి , సి మోహన్‌తేజ ఇంచార్జ్ ఏఓ, శిల్పారామం సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మిడివరానికి మహర్దశ

విశాలాంధ్ర - అమలాపురం : అభివృద్ధి చేస్తున్న వారు ఆస్తులు అమ్ముకుంటున్నారు. చేయని మాజీలు అంతస్తులు కడుతున్నారు. ఇందులో మొదటి పదం ప్రస్తుత ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకి వర్తిస్తుండగా రెండవ పదం ఎవరికి వర్తిస్తుంది అన్నది ఘనత వహించిన ముమ్మిడివరం నియోజకవర్గ ప్రజలకు ఎరుక. గడిచిన ఐదేళ్లలో అభివృద్ధికి ఆమడ దూరంలో వున్న ముమ్మిడివరంలో ఒక్కటంటే ఒక్కటి అభివృద్ధికి నోచుకోక అత్యంత కీలకమైన ముమ్మిడివరం నుండి కాట్రేనికోన వయా అయినాపురం రోడ్ ఒక్కటి చాలు గడిచిన ఐదేళ్లలో జరిగిన అభివృద్ధికి సాక్షి భూతంగా నిలుస్తోంది. గ్రామాల్లో అయితే ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసి ప్రజల్ని వెక్కిరిస్తున్నాయి. తమగోడు చెప్పుకుందాం అన్నా వినే నాథుడు లేక అల్లాడిపోయారు. మండలానికో సామంతునికి అధికారం కట్టబెట్టి నియోజకవర్గం నాలుగు మండలాల్లో వారు సాగించిన అరాచకం ముమ్మిడివరం నియోజక వర్గంలో మరో పాతికేళ్ళు గడిచినా వారు సాగించిన దోపిడీ జనం మరిచిపోలేమని చెబుతున్నారు. ప్రస్తుతం దాట్ల బుచ్చిబాబు ఎమ్మెల్యే అయినాక ఇప్పుడిపుడే అభివృద్ధికి భీజాలు పడుతున్నాయి. ప్యాకేజీ పనుల్లో ఐదేళ్లు జరగకుండా ఆగిపోయిన నిత్య నరకమైన ముమ్మిడివరం, కాట్రేనికొన రోడ్ పనుల్లో కదలిక వస్తోంది. నియోజక వర్గంలో రోడ్లన్నీ కొద్దిరోజుల్లో నూతనత్వాన్ని సంతరించుకోనున్నాయి. నిత్యం గతుకులమయంగా ఐదేళ్లు నరకం చూపిన రోడ్లు ప్రజలకు విముక్తి పొంద నున్నాయి. చాలాకాలంగా ముందడుగు వేయకుండా పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం నిలిచిన గుత్తెన దీవి వద్ద గోదావరిపై వంతెనకు విముక్తి లభించబోతోంది. సుమారు 300 కోట్లకు పైగా వివిధ పెండింగ్ వర్కు ప్రతిపాదనలతో వివిధ శాఖల్లో పెండింగ్‌లో వున్నాయి. వాటి మంజూరు కోసం దాట్ల సుబ్బరాజు సోదరుడు పృథ్వీ రాజు కూడా అమరావతిలో పావులు కదుపుతూ శరవేగంగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నారు. తన సొంత ఖర్చులతో పనిచేస్తానని విప్ వల్ల ఏర్పడే పరిచయాలతో నియోజకవర్గ సమస్యలు పరిష్కారమయితే చాలునని బుచ్చిబాబు ఘంటా పదంగా చెబుతున్నారు. దాట్ల ఎమ్మెల్యేగా ముమ్మిడివరం నియోజకవర్గం రానున్న రోజులు సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని భావిస్తున్నారు.

సీఎం సహాయనిధి పంపిణీ

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పది మందికి నిధులు మంజూరు అయ్యాయి. దీనిలో భాగంగా 8,32,885 రూపాయలు మంజూరయినట్టు కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా కొవ్వూరుకి చెందిన చెల్లె వెంకటరమణకు 95,837 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సూరపనేని చిన్ని, కంటమణి రామకృష్ణ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండల కేంద్రమైన ఏలేశ్వరంలో నేడు అనగా ఆదివారం నిర్వహించే ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏలేశ్వరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. సాయి శంకర్ నేత్రాలయ సౌజన్యంతో కాకినాడకు చెందిన కిరణ్ కంటి ఆసుపత్రి ప్రఖ్యాత వైద్యులు ఈ శిబిరంలో వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ శిబిరంలో విద్యార్థుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలను నిర్వహించి మందులు, కళ్ళజోళ్ళు ఉచితంగా అందించి, ఆపరేషన్లు కూడా చేయించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసరగ్రామాలప్రజలు వినియోగించుకోవాలన్నారు.

ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రారంభం

విశాలాంధ్ర - రావుల పాలెం : రావులపాలెంలోని ప్రగతి నర్సింగ్ హెూమ్‌లో ఎన్టీఆర్ వైద్య సేవలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ హాజరయ్యారు. కెవి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల పట్టాభి రామయ్య వంటి ప్రముఖులు కూడా పాల్గొన్నారు. చిలువూరి సతీష్ రాజు, పడాల కొండాెడ్డి తదితర కూటమి నాయకులు ఈ కార్యక్రమాన్ని మరింత ప్రాముఖ్యంగా నిలిపారు. ఈ కార్యక్రమం వైద్య సేవల ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేయడంలో కీలకంగా మారింది. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు ఎన్టీఆర్ వైద్య సేవలు గొప్ప సాధనమని పేర్కొన్నారు. నర్సింగ్ హెూమ్‌లో సాంకేతికంగా ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రతను ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ సేవలు ఆవశ్యకమని నాయకులు అభిప్రాయపడ్డారు. పారదర్శకమైన వైద్య సేవల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

శ్రీనివాసా ఇంజనీరింగ్‌లో డ్రోన్ పైలట్స్‌కు శిక్షణ

విశాలాంధ్ర - కాట్రేనికోన : చెయ్యేరు శ్రీనివాసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో అకిన్ అనలిటిక్స్ సంస్థ డ్రోన్ పైలట్ శిక్షణా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భద్రత , అర్హతా ప్రమాణాల్ని తనిఖీ చేసేందుకు ఢిల్లీ నుండి డైరక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డిజిసిఎ పర్యవేక్షక బృంద సభ్యులు హాజరై కళాశాలలో ఏర్పాటు చేసిన డ్రోన్ పైలట్ శిక్షణ కేంద్రము ఏర్పాటు తగు మౌళిక సదుపాయములు, వాటి సాంకేతిక నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. కళాశాలలో జరిగిన సమావేశంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డివిఎన్ఎస్ వర్మ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిచెందుతున్న దశలో డ్రోన్ ఆవశ్యకత అన్ని రంగములలో పెరిగిందని ముఖ్యంగా వ్యవసాయరంగంలో పంటకు ఎరువులు, పురుగుమందులు వంటివి రసాయనం పిచికారి చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్, సభాధ్యక్షులు డాక్టర్ ఎం శ్రీనివాస కుమార్ ప్రసంగిస్తూ డ్రోన్ ఆవశ్యకత వివధ రంగము లలో విస్తరించిందని ప్రముఖంగా వ్యవసాయరంగం, సైన్స్ అండ్ రెస్క్యూలో, విపత్తుల నిర్వహణ, వన్యప్రాణుల పర్యవేక్షణ, అగ్ని మాపకములోను, కమ్యునికేషన్ రంగంలో ఆధునిక సాంకేతి రంగములలో వినియోగించటం ద్వారా నూతన ఒరవడికి నాంది పలికిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళా శాల పాలక వర్గ సభ్యులు సందీప్, వివిధ విభాగాల డీన్స్ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో సత్వర నాయం

విశాలాంధ్ర - ఆలమూరు : లోక్ అదాలత్‌లో కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని ఆలమూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆలమూరులో స్థానిక కోర్ట్ ఆవరణములో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను ఆయన ప్రారంభించారు. 84 కేసులను పరిష్కరించారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పుని దీని ద్వారా కేసులను పరిష్కరించుకొని సమయాన్ని డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు జొన్నపల్లి సత్య నారాయణ, పీపీవి శ్రీరాములు, బెంచ్ మెంబర్ కేవివి సాయి రాం, స్థానిక న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నడకుదురులో రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - కరప : మండలంలోని నడకుదురు గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించామని తహశీల్దార్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు పాల్గొని రెవెన్యూ సదస్సులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రెండవ దఫా రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను దర ఖాస్తు రూపంలో అందించవచ్చని అన్నారు.

రాజీయే రాజమార్గం

సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలా రాణి

విశాలాంధ్ర - రాజోలు : రాజీయే రాజమార్గం అని రాజోలు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయాధికార సంస్థ చైర్మన్ ప్రమీలా రాణి అన్నారు. శనివారం రాజోలు కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో కక్షిదారులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్ఎల్ఎస్‌సి కమిటీ చైర్మన్ ప్రమీలా రాణి మాట్లాడుతూ లోక్ ఆధాలత్‌లో ఒక్కసారి రాజీ చేసుకుంటే ఆకేసు ఏఇతర న్యాయ న్యాయ స్థానాల్లో అప్పీలు చేసిన చెల్లదు అని అన్నారు. అది రాజ శాసనంతో సమానం అని అన్నారు. అనంతరం జరిగిన న్యాయ అవగాహన సదస్సులో 71 కేసులకు రూ. 77,82,748ల ఆర్థిక లావాదేవీలు పరిష్కారం అయ్యాయని సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలా రాణి, జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు తెలిపారు. 12 సివిల్ కేసులకు 75.15 లక్షలు, బిఎస్ఎన్ఎల్ 11 కేసులకు 10,748, బ్యాంకు 11 కేసులకు 2.67 లక్షలు, 37 క్రిమినల్ కేసులు పరిష్కరించబడ్డాయి. మొదటి బెంచ్ సభ్యులుగా సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలా రాణి, మాజీ ఏపీపీ ఆచంట శ్రీనివాస్, రెండవ బెంచ్ సభ్యులుగా జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు, న్యాయవాది డిఎస్ఎస్ఆర్ఏ శ్రీనివాస్ వ్యవహరించారు.

నీటి సంఘ సభ్యులకు "దాట్ల" అభినందనలు

విశాలాంధ్ర - తాళ్లరేవు : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి మల్లవరం నీటి సంఘం ఎన్నికల్లో మొగలతుర్తి శ్రీనివాసరావు అధ్యక్షులు, యడ్ల సుబ్బారావు ఉపాధ్యక్షులుగా, ఇంకో 10 మంది డైరెక్టర్లుగా ఇనామినస్ ఎన్నికైన సభ్యులను ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు అభినందనీయులు తెలియజేశారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ 5సంవత్సరాలుగా నీటి సంఘాలు నిర్వీర్యం అయిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా రైతులకు మేలు చేయాలని ఈ ఎన్నికలు నిర్వహించారని, సంఘం సభ్యులు అందరూ బాధ్యతగా స్వీకరించి ప్రభుత్వంకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఇంజరం వంతెన నిర్మాణం పనులు కూడా టెండర్లు పిలిచి ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకట రమణ(బాబి), టేకుమూడి లక్ష్మణరావు, నడింపల్లి వినోద్, ధూళిపూడి గోవిందరావు, అల్లూరి రామకృష్ణంరాజు, పలివెల సత్తిబాబు, పిల్లి సత్తిబాబు, ధూళిపూడి సుబ్బారావు, దున్నా సుబ్రహ్మణ్యం, బల్ల చిరంజీవి, నేతల నాగార్జున, దడాల సత్తికొండ, దొమ్మేటి లోవరాజు, చిన్న బాబు, చిట్టూరి వెంకటేశ్వరరావు, వేగి ప్రసాద్, ఆనాల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో కేన్సర్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో రాజమహేంద్రవరం డెల్టా ఆసుపత్రి వారితో కేన్సర్‌పై ఒక రోజు సదస్సు నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసుపత్రికి చెందిన డా సుమంత్ మండవ మాట్లాడుతూ మానవ శరీరంలో కణములు అస్థవ్యస్థంగా పెరిగిపోవడం వలన శరీరం నందు కణితులు ఏర్పడి అవి కేన్సర్‌గా రూపాంతరం చెందునని, శరీరంలో ఎక్కడ కణితులు ఏర్పడిన ముందు జాగ్రత్తలు తీసుకొనుట వలన క్యాన్సర్ నయం చేయడం సులభమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ క్యాన్సర్ మన శరీరంలో ఏ భాగానికైనా వచ్చే ప్రమాదం వున్నదని అయినా గర్భాశయం, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తులు, పేగులు, శ్వాస నాళాలు మొదలైన భాగాలు ఈ వ్యాధి సోకే ప్రమాదం ఎక్కువని, ఈ వ్యాధి నిరోధమునకు ప్రాథమిక దశలో గుర్తిస్తే, ఈ వ్యాధిని కొంత వరకు తగ్గుముఖం పట్టవచ్చని తెలిపారు. కళాశాల డీన్ అడ్మినిస్ట్రేషన్ డా వైకె సుబ్బారావు మాట్లాడుతూ క్యాన్సర్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వ్యాధి అని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఇందులో ఎక్కువ భాగం ముందుగా గుర్తించి చికిత్స అందించడం ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. డీన్ కెరీర్ గైడెన్స్ డా డి కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కాన్సర్ పై అవగాహన కలిగి వుండి అప్రమత్తంగా ఉండవలెనని తెలిపారు. ఈ కార్యక్రమమునకు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చిట్టూరి రాంప్రసాద్ , డా ఎమ్ రఘునాథ్ సమన్వయకర్తగా వ్యవహరించారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

బలరాముడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే సత్తి పరామర్శ

విశాలాంధ్ర - పెదపూడి : ఇటీవల మృతి చెందిన కట్టు బలరాముడు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరామర్శించారు. శనివారం కైకవోలులో బలరాముడు కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే సత్తి, ఉప సర్పంచ్ పండు చేతుల మీదుగా బియ్యం బస్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నికల నిలిపివేత

విశాలాంధ్ర - గొల్లప్రోలు : పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో అధికార పార్టీ కూటమి నాయకులకు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మధ్య శనివారం విభేదాలు తలెత్తాయి. అధికారులు మధ్య సమన్వయ లోపంతో జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికను ఎలక్షన్ అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. దీంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.

స్మార్ట్ డిజైన్ హ్యాకథాన్ 2కే-25 పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే స్మార్ట్ డిజైన్ హ్యాకథాన్ 2కే-25 పోటీకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ ప్రో ఛాన్సలర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ హ్యాకథాన్ జనవరి 24, 2025న జాతీయ స్థాయిలో జరుగుతుందని ముఖ్యంగా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మాత్రమే ఏర్పాటు చేసిన ఈ పోటీలు విద్యార్థుల సృజనాత్మ కతను ప్రదర్శించడానికి ఒక గొప్ప వేదికగా ఆదిత్య నిలు స్తోందన్నారు. ఈ పోటీల్లో విజేతలకు రూ.50,000 నగదు బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమం లో ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి సురేష్, డీన్స్ దా డోలా సంజయ్, జెడి వెంకటేష్ , సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ రామ్‌మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఎపెక్స్ ఎస్తటిక్ హాస్పటల్ ప్రారంభం

విశాలాంధ్ర - రావుల పాలెం : రావులపాలెం రింగు రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఎపెక్స్ ఎస్తటిక్ హాస్పటల్‌ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా కెవి సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. గుత్తుల పట్టాభి రామయ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిలువూరి సతీష్ రాజు కార్యక్రమాన్ని సమన్వయించారు. నూతన హాస్పటల్ అందించే సేవలను నేతలు ప్రశంసించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి అధునాతన సౌకర్యాలతో ఏర్పాటైన హాస్పటల్ అని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఇది రావులపాలెం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలదని అన్నారు. కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

కాట్రేనికోన సాగునీటి సంఘం అధ్యక్షులుగా వాసంశెట్టి

విశాలాంధ్ర - కాట్రేనికోన : వైసీపీ సాగునీటి ఎన్నికలను బహిష్కరించడంతో కూటమి నాయకులు సమక్షంలో శనివారం ప్రశాంతంగా ఏకగ్రీవంగా ఎన్నికలు ముగిసాయి. కాట్రేనికోన సాగునీటి సంఘం అధ్యక్షులుగా వాసంశెట్టి రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా అంకాడి నాగేశ్వర రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు సుంకర పవిత్ర కుమార్, సుంకర వెంకటరమణ, రాజుల పూడి మల్లేశ్వరి, శీలం శ్రీనివాసరావు, ఒగూరి భాగ్యశ్రీ, గుబ్బల వెంకటేశ్వరరావు, లంకె సత్యవతి, సంగాని శ్రీను అంగాని శేషగిరి వర్మ, మేడిశెట్టి వెంకట నారాయణలను సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా తహశీల్దార్ సునీల్‌కుమార్ వ్యవహరించారు. పల్లంకుర్రు నీటి సంఘం అధ్యక్షులుగా ఇసుకపట్ల వెంకటరమణ, చెయ్యూరు నీటి సంఘం అధ్యక్షులుగా యనమదల బాలాజీ, ఉప్పూడి నీటి సంఘం అధ్యక్షులుగా బండారు జగపతి రాజారావు, దొంతికుర్రు సంఘం అధ్యక్షు లుగా పిన్నమరాజు గంగరాజు, కందికుప్ప నీటి సంఘం అధ్యక్షులుగా ఆకాశం శ్రీనుబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమాల్లో రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు జంగా శ్రీనివాసరావు, మోకా అప్పాజీ, సత్తాల ప్రసాద్, గుత్తుల సూరిబాబు, బొక్కా చిన్న తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం : కపిలేశ్వరపురం మండలం పరిధిలోని ఐదు గ్రామాల నీటి వినియోగదారుల సంఘం సభ్యులు, వారి ద్వారా ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంట్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాచర నీటి వినియోగదారుల సంఘంనకు చెందిన 12 మందికి ఒక్కొక్కరే నామినేషన్ వెయడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పోలింగ్ అధికారి అప్పారావు మీడియాకు తెలిపారు. అలాగే ఎన్నికయిన 12మంది సభ్యులు నుండి ప్రెసిడెంటుగా కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన కొరపాటి జానకి రామయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా మాచర గ్రామానికి చెందిన సలాది సీతారాంబాబు, తాతపూడి గ్రామానికి చెందిన ప్రెసిడెంట్మేక శివప్రసాద్. వైస్ ప్రెసిడెంట్ చుండ్రు భవ్య కాలేరు గ్రామానికి చెందిన గుణ్ణం సూర్యనారాయణమూర్తి ప్రెసిడెంట్‌గా, టేకి గ్రామానికి చెందిన గుత్తుల పుత్రయ్య వైస్ ప్రెసిడెంట్‌గా, వల్లూరు గ్రామానికి చెందినకాకర్ల శ్రీమన్నారాయణ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ సలుమూరి సింహాచలం, అంగర గ్రామానికి చెందిన ప్రెసిడెంట్ కొమ్మిశెట్టి నాగ సూరిబాబు, వైస్ ప్రెసిడెంట్ చూడే గోవిందరాజు, ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగిందని పోలింగ్ అధికారి తెలిపారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నీటి వినియోగ దారులు సంఘాలను నిర్వీర్యం చేసిందని, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు విమర్శించారు. 2019-2024మధ్య జగన్ ప్రభుత్వంలో సాగునీటి కాలువలు, డ్రైనేజీలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రైతులను సంఘటిత పరచి డ్రైనేజీలు, సాగు నీటి కాలువలు అభివృద్ధి పరుస్తామని నూతనంగా ఎన్నికైన నీటి సంఘం అధ్యక్షుడు కొరపాటి జానకిరామయ్య, సభ్యులు బలుసు అబ్బు తెలిపారు. తహసీల్దార్ చిన్నారావు, కపిలేశ్వరపురం సర్పంచ్ సాకా శ్రీనివాసరావు, రైతులు, విఆర్‌వోలు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

అల్లవరం : నీటి సంఘం అధ్యక్షులు ఎన్‌డిఏ కూటమిలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. కొమరి గిరిపట్నం నీటి సంఘం అధ్యక్షులుగా దాట్ల గోపి రాజు, ఉపాధ్యక్షులుగా ఎర్రంశెట్టి నాగేశ్వరావు, బెండమూరులంక అధ్యక్షులు గుర్రం బాబు, గోడిలంక అధ్యక్షులుగా బొక్కా శివనారాయణ ప్రసాద్, తాడికొన అధ్యక్షులుగా సాధనాల నాగవేంకట సత్యనారాయణ, దేవగుప్తం అధ్యక్షులుగా మెడిద వీర వెంకట సత్యనారాయణ ఎన్నిక అయ్యారని తహసీల్దార్ నర్సారావు తెలిపారు. నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం కావడంతో ఎన్‌డిఏ మండల నాయకులు హర్షం వ్యక్తం చేసారు. కొమరాగిరిపట్నం నీటి సంఘం అధ్యక్షులు దాట్ల గోపిరాజు నీటు పారుదల ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉందని పలువురు తెలిపారు.

ఆలమూరు : ఆలమూరు మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం సాఫీగా సాగాయి. మడికి నీటి సంఘం అధ్యక్షునిగా చెల్లబోయిన శివప్రసాద్, ఉపాధ్యక్షునిగా తమ్మన సూర్యచంద్రం, చొప్పెల్ల సాగునీటి సంఘం అధ్యక్షునిగా మెర్ల గోపాలస్వామి, ఉపాధ్యక్షునిగా పాలచర్ల సత్యనారాయణ, ఆలమూరు సాగునీటి సంఘం అధ్యక్షునిగా చింతలూరుకు చెందిన వైట్ల గంగరాజు, ఉపాధ్యక్షునిగా పెనికేరుకు చెందిన శీలం వెంకటరమణ, చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షునిగా పెదపళ్లకు చెందిన గారపాటి శ్రీనివాస్ చౌదరి, ఉపాధ్యక్షునిగా కలవచర్లకు చెందిన వడ్డీ శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష ఉపాధ్యక్ష స్థానాలతో పాటు సభ్యులకు జరిగిన ఎన్నిక సైతం సాఫీగా సాగింది. ఈ మేరకు పలువురు నాయకులు నీటి సంఘం సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.

అనపర్తి : కుతుకులూరు,పొలమూరు నీటి సంఘం అధ్యక్షులుగా పడాల వెంకటసుబ్బారెడ్డి, చిర్ల ఆదిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కుతుకులూరు,పొలమూరు నీటి సంఘం అధ్యక్షులు పడాల వెంకట సుబ్బారెడ్డి, చిర్ల ఆదిరెడ్డి,నీటి సంఘం సభ్యులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లు హేమ తులసి, సత్తి దేవదాన రెడ్డి, కర్రి వెంకట రామారెడ్డి, పలుగ్రామాల ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రంగంపేట : రంగంపేట నీటి సంఘం రంగంపేట నీటి సంఘం అధ్యక్షునిగా శ్రీనివాసరావు ఏకగ్రీవంఎన్నికల్లో అధ్యక్షులు, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రంగంపేట నీటి సంఘం అధ్యక్షునిగా గారపాటి వీర వెంకట శ్రీనివాసరావు, సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

ఆత్రేయపురం : మండలంలోని ఆత్రేయపురం సాగునీటి సంఘం అధ్యక్షునిగా ఉచ్చిలీ గ్రామానికి చెందిన తోట కూర సత్తి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆత్రేయపురం సాగునీటి సంఘం ఎన్నికల ప్రక్రియ ఆత్రేయపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సాగు నీటి సంఘం అధ్యక్షునిగా తోటకూర సత్తి రాజు, ఉపాధ్యక్షునిగా ఆత్రేయపురం గ్రామానికి చెందిన కాశీ విశ్వనాథరాజు ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. వీరితోపాటు మరో పదిమంది సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆత్రేపురం సాగునీటి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన తోటకూర సత్తిబాబును మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) వారిని సన్మానించారు, టిడిపి నాయకులు పలువురు జనసైనికులు అభినందించారు.

రాజోలు : రాజోలు నీటి సంఘం అధ్యక్షుడిగా శివకోటి గ్రామానికి చెందిన పినిశెట్టి వెంకట స్వామి (బుజ్జి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని రాజోలు బాలురు ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి మద్దతుదారులు ఏకగ్రీవంగా గెలిచారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు, డైరెక్టర్లను కూటమి నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కరప : కరపలో నీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో వివిధ గ్రామాలలో నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. పెనుగుదురు గ్రామం నీటి సంఘం అధ్యక్షులుగా తుమ్మలపల్లి గోవిందరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చింతపల్లి, శహ పురం, కాండ్రేగుల, సంపర, గొడ్డటిపాలెం జెడ్ భావారం, అరట్లకట్ట, కరప, కొరిపల్లి, పాతర్లగడ్డ, గ్రామాలకు ఏకగ్రీవంగా మెర్ల వీర వెంకట ప్రభాకర్ చౌద రిని అధ్యక్షులుగా, దూబ సత్తిరాజు ఉపాధ్యక్షులుగాను ఎన్నుకున్నారు. గొరు పూడి, పాతర్లగడ్డ, జి వేమవరం, కరప, చొల్లంగి పేట నీటి సంఘాలకు జాకా అప్పలరాజు అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బందారు మురళి, భోగి రెడ్డి కొండబాబు, భోగి రెడ్డి గంగాధర్, పంపన కన్నారావు, గంట నాని బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

కడియం : మండలంలోని కడియం, మురమండ నీటిసంఘాలు ఏకగ్రీవమయ్యాయి. శనివారం జరిగిన ఎన్నికల్లో ఎటువంటి ఇబ్బందులు, పోటీ లేకుండానే ప్రశాంతంగా ముగిసాయి. కడియం నీటిసంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా చిక్కాల ఈశ్వరరావు, సూరపురెడ్డి జానకిరామయ్య, మురమండ నీటిసంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా గన్ని రామారావు, కలిదిండి సూర్యనారాయణ ఎన్నికయ్యారు. కడియం నీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన చిక్కాల ఈశ్వరరావు రెండు పర్యాయాలు కడియం శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయానికి ధర్మకర్తల మండలి ఛైర్మన్ గా పనిచేశారు. అలాగే సుదీర్ఘ కాలం కడియం రైతు సంఘ అధ్యక్షులుగా పనిచేసి ఆవ రైతుల సమస్యలను పరిష్కరించడంలో విశేష కృషి చేసారు. ఈ సందర్భంగా కడియం నీటి సంఘం నూతన అధ్యక్షులను, సంఘ సభ్యులకు ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, గ్రామ ఉప సర్పంచ్ వెలుగుబంటి నానీ, సీనియర్ టీడీపీ నాయకులు ప్రత్తిపాటి రామారావు చౌదరి, ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

జగ్గంపేట : మండలంలో శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నికలు అన్నిచోట్ల ఏకగ్రీవం అయ్యాయి. మండల పరిధిలో ఉన్న 16 పెద్ద చెరువులకు, 103 చిన్న చెరువులకు ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఐతే అన్ని చోట్ల ఏకగ్రీవం అయ్యాయని తహసీల్దార్ జెవిఆర్ రమేష్ తెలిపారు. రామవరం ముత్యాలమ్మ చెరువు అధ్యక్షునిగా టిడిపికి చెందిన ఆడబాల సందీశ్వరరావు, ఇర్రిపాక గోపాలరావు చెరువు ఛైర్మన్‌గా జ్యోతుల ఈశ్వరరావు, రాజపూడి వేంకటేశ్వర చెరువు అధ్యక్షునిగా నంగన నారాయణరావు, గొల్లలగుంట దొర చెరువు కమిటీ ఛైర్మన్‌గా మల్కి శివ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఏలేరు కాలువ కమిటీ అధ్యక్షునిగా గట్టిం జయబాబు, మల్లిశాల, రాజపూడి, తిరుమలాయపాలెం పుష్కర కాలువ కమిటీ ఛైర్మన్‌గా మిరియాల సత్యన్నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అభినందించారు.

ఏలేశ్వరం : మండలంలోని ఏలేరు రిజర్వాయర్ మేజర్ నీటి సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు ఏకగ్రీవమయ్యాయి. ఏలేశ్వరం అధ్యక్షునిగా సామంతుల కృష్ణ కిషోర్, ఉపాధ్యక్షుడిగా చిలకమర్తి మునేశ్వరరావు, లింగంపర్తి అధ్యక్షునిగా ఎస్‌జివి సుబ్బరాజు, ఉపాధ్య క్షునిగా పెంటకోట కృష్ణ, తిరుమాలి అధ్యక్షునిగా పసల రమణ, ఉపాధ్యక్షులుగా అడబాల సుబ్బనారాయణ, సిరిపురం అధ్యక్షునిగా చిలకమర్తి ఆదినారాయణ, ఉపాధ్యక్షునిగా అడ్డాల వెంకటరమణ, మర్రివీడు అధ్యక్షునిగా నీలి వీర భద్ర రావు, ఉపాధ్యక్షునిగా తెలు అప్పారావు, లక్ష్మీపురం అధ్యక్షురాలుగా నైనాలశెట్టి సుజాత ఎన్నికయ్యారు. ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, నాయకులు అభినందించారు.

యు కొత్తపల్లి : మండలంలో ఉన్న ఆరు నీటి సంఘాలకు శనివారం ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికల నిర్వహణ అధికారులు ఎన్నికలు నిర్వహించారు. కొమరగిరి అధ్యక్షుడిగా కటారి రాజబాబు, ఉపాధ్యక్షుడిగా తోట ప్రసాదు, యు కొత్తపల్లి అధ్యక్షుడిగా తలారి వెంకట త్రిమూర్తులు, ఉపాధ్యక్షుడిగా కుక్కల నాగ వరలక్ష్మి, ఎండపల్లి అధ్యక్షుడిగా మురాల శెట్టి సునీల్ కుమార్, ఉపాధ్యక్షుడిగా జ్యోతుల లక్ష్మణ్ కుమార్, ఇసుకపల్లి అధ్యక్షుడిగా నడింపల్లి సత్యనారాయణ రాజు, ఉపాధ్యక్షుడిగా చెరుకూరి నాగబాబు, రమణక్కపేట అధ్యక్షుడిగా పెనుమల్లు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా మురాల శెట్టి సత్తిబాబు, నాగులపల్లి అధ్యక్షుడిగా అనిశెట్టి సత్యానంద రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చింతపల్లి సూర్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరుతోపాటు 72మంది సభ్యులు ఎన్నుకొన్నారని తహశీల్దార్ చిన్నారావు తెలిపారు.

CHANGE OF NAME
I, NIMMAKAYALA NAGA SIRESHA (New Name), D/O SATYANARAYANA, Previously Called MUTTANGI NAGA SIRESHA (Old Name), Resident of D.No:9-1-88/4, Suryanarayana Peta, Back Side RDO Office, Amalapuram, Dr.B.R.Ambedkar Konaseema Dist., Pin:533201, Andhrapradesh. I have changed my name from MUTTANGI NAGA SIRESHA (Old Name) To NIMMAKAYALA NAGA SIRESHA (New Name) for all practical purposes.

త్వరలోనే బీసీ యాక్షన్ ప్లాన్

- రాజమహేంద్రవరంలో బీసీ స్టడీ సర్కిల్‌ను శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : జాతీ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని, భావి భారతానికి ఉపాధ్యాయులు రూప కర్తలని అటువంటి రంగాన్ని ఎంచుకొని శిక్షణ పొందుతున్న డీఎస్సీ అభ్యర్థులను రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. తూర్పుగోదావరి జిల్లా రాజ మహేంద్రవరం లోని బీసీ స్టడీ సర్కిల్ (వెనుకబడిన తరగతుల అధ్యయన కేంద్రం) లో నిర్వహిస్తున్న "మెగా డీఎస్సీ-2024-25 ఉచిత శిక్షణ తరగ తులను" మంత్రి కందుల దుర్గేష్ శనివారం స్వయంగా పరిశీలించారు. అన్ని రంగాల్లో ప్రతి భను ప్రదర్శిస్తున్న వెనుకబడిన తరగతుల కులాల విద్యార్థులు మరింత కష్టపడి చదివి భవిష్యత్తులో అద్భుతమైన ఉపాధ్యాయుడిగా రాణించేందుకు ఇదొక సువర్ణ అవకాశమని, గొప్ప వేదిక అని మంత్రి పేర్కొన్నారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ లా త్వరలోనే బీసీ యాక్షన్ ప్లాన్ తీసుకొస్తామని తద్వారా అవకాశాలను మరింత మెరుగుపరుస్తామని, అందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో ఇదిగో డీఎస్సీ అదిగో డీఎస్సీ అంటూ ఊరించి అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 16 వేల పైచిలుకు పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిందన్నారు. అభ్యర్థులు కష్టం, ప్రతిభను నమ్ముకుని ముందుకు వెళ్తే కూటమి ప్రభుత్వం నూటికి నూరు శాతం చేయూతనిస్తుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. 90 శాతం కష్టం, 10 శాతం అదృ ష్టం కలిసి వస్తే విజయం వరిస్తుందన్నారు. 13 డిసెంబర్ 2024న ప్రారంభించిన మెగా డీఎస్సీ ఉచిత శిక్షణ తరగతులు 12 ఫిబ్రవరి,2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. అదేవిధంగా 14 ప్రదేశాల్లో బీసీ, ఎస్సీ హాస్టల్లో సిఎస్ఆర్ ఫండ్ ద్వారా నిధులు వినియోగించి మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తున్న కలెక్టర్ ప్రశాంతిని మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. త్వరలోనే ఎస్సీ, బీసీ హాస్టల్లో మరి మెరుగైన వసతులు కల్పించే దిశగా కృషి చేస్తామని మంత్రి పేర్కొ న్నారు. 18 ఏళ్ల ప్రాయంలోనే ఫిడే వరల్డ్ ఛాంపి యన్ షిప్ విజేతగా నిలిచిన దొమ్మరాజు గుకేష్ కు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, పోటీ పరీక్షలలో విజయం సాధించడం లో సబ్జెక్టు పై అవగాహన, చిత్తశుద్ధి, దృఢ సంకల్పం ఉండాలన్నారు. బిసి స్టడీ సర్కిల్ లో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం మెగా డిఎస్సీ స్క్రీనింగ్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉచిత శిక్షణ కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. రాజమండ్రీ అర్బన్ శాసన సభ్యు లు ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ, గత ప్రభుత్వం హయాంలో డిఎస్సి నిర్వహించలేదని, అందువల్ల స్కూల్స్‌లో అవసరమైన బోధన సిబ్బంది లేక విద్యా ప్రమాణాలు తగ్గినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, బిసి స్టడీ సర్కిల్ ఇన్చార్జి డైరెక్టర్ కే ఎన్ జ్యోతి, బీసీ సంక్షేమ అధికారి పి ఎమ్ రమేష్, సీనియర్ ఫ్యాకల్టీ సూర్య ప్రకాశరావు, సాంఘిక సంక్షేమ, బిసి సంక్షేమ, ఎస్టీ సంక్షేమ వసతి గృహాల వార్డెన్స్, డిఎస్సీ స్క్రీనింగ్ పరీక్షలలో విజయం సాధించిన అభ్యర్థులు పాల్గొన్నారు.

నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర - అమలాపురం : సమైక్య భారతి పశ్చిమ బెంగాల్ తెలుగు జాతి ఐక్య వేదిక ఆధ్వర్యంలో అమర జీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి ఈనెల 15వ తేదీ ఆదివారం అమలాపురం గడియార స్తంభం వేదికపై ఘనంగా నిర్వహిస్తున్నట్లు సమైక్య భారతి జాతీయ సమన్వయ కర్త కన్నయ్య తెలిపారు. శనివారం స్థానిక విష్ణు శ్రీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని అమరజీవి మధుర గాయకుడు ఘంటసాల సుమధుర గీతాలు పడేందుకు సాలూరి రాజేశ్వరరావు, పెండ్యాల నాగేశ్వరరావు సారథ్యంలో సంగీత విభావరి ఏర్పాటు చేశామన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు కడు పేదరికంలో జన్మించి తల్లి రెక్కల కష్టంతో పెరిగి ముంబై జాబిలీ టెక్నికల్ ఇన్స్టిట్యూట్‌లో నాలుగేళ్ల ఇంజనీరింగ్ కోర్సు చేసి ఉద్యోగం సంపాదించారన్నారు. మూడు పదుల వయస్సులోనే భార్యా పిల్లల్ని కోల్పోయినా దండి సత్యాగ్రహం సమయంలో గాంధీ జి స్వతంత్ర సమ్మరంలో దూకి పలుమార్లు జైలుకి వెళ్లిన దేశభక్తుడు పొట్టిశ్రీరాములు హిందూ ముస్లిం ఐక్యత రెల్లి కార్మికుల మద్యపాన నిషేదం జైళ్ల సంస్కరణ విద్యార్థుల సమస్యలకోసం కృషి చేశారన్నారు. హరిజన టెంపుల్ ఆక్ట్ హరిజన సివిల్ దేశిబిలిటీ ఆక్ట్ హరిజనసేవ దినోత్సవ చట్టం రావటానికి నాలుగు సార్లు దీక్షలు చేసిన పోరాట శీలి అని కొనియాడారు. తెలుగు రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు పోరాటం చేశారన్నారు. బిజెపి జాతీయ కిసాన్ మొర్చా సభ్యుడు నల్లా పవన్ సభా అధ్యక్షత వహించారు. ఆదివారం జరిగే వర్ధంతి సభకు పలువురు ప్రముఖులు హాజరు కానున్నారని చెప్పారు.

సాఫీగా నీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రతిపాడు మండలంలో శనివారం నీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. 138 టీసీలకు సంబంధించి 135 సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని 17 సాగునీటి సంఘాల ఎందుకు నిర్వహించగా 17 మంది అధ్యక్షులుగా మరో 17 మంది ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను తాసిల్దార్ సూర్యప్రభ, ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం, ఇరిగేషన్ ఏఈ ఇబ్రహం, డిటి కె పుణ్యవతి, ఆర్ఐ గోపాలకృష్ణలు పర్యవేక్షించారు. అలాగే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.

ఉండ్రాజవరం: మండలంలో నీటి సంఘం ఎన్నికలు శనివారం ప్రశాంతంగా, ఏకగ్రీవంగా ముగిశాయి. నాలుగు సంఘాలు, నలుగురు అధ్యక్షులు, నలుగురు ఉపాధ్యక్షులు, మొత్తం 48 మంది టెరిటోరియల్ కౌన్సిల్ మెంబర్లుగా ఉండే ఈ సంఘాలు నాలుగు సంవత్సరాల కాలానికి తమ విధులు నిర్వర్తిస్తారన్నారు ఆర్థరైజ్డ్ ఆఫీసర్, ఉండ్రాజవరం తహసిల్దార్ పి యెన్ డి ప్రసాద్. మండలంలోని ఉండ్రాజవరం, సత్యవాడ, పసలపూడి, వేలివెన్ను కేంద్రాలలో అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ ను ఆయన పరిశీలించారు. వేలివెన్ను సంఘానికి బూరుగుపల్లి శ్రీనివాసు, బొడ్డు వెంకట రవితేజ, ఉండ్రాజవరం పాలడుగుల సత్య వెంకటరామరాజు, కంటిపూడి రాంబాబు, సత్యవాడ కోమట్లపల్లి వీర్రాజు, చాట్రాది నాగేశ్వరరావు, పసలపూడి బలుసు వెంకట రత్నం, మద్దిపాటి శ్రీనులు అధ్యక్ష ఉపాధ్యక్షులు గా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు పీవోలుగా సాయిరాం ప్రసాద్, దుర్గారావు, పి రామలింగేశ్వరరావు, చోళ రాజు, తదితరులు 12 మంది, ఏపీవోలు గా 12 మంది వ్యవహరించారు. ఏఈ డ్రెయిన్స్ కే ఈశ్వరి, వీఆర్వోలు పాల్గొన్నారు.

గండేపల్లి : మండలంలో శనివారం నీటి సంఘ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు తహశీల్దార్ శ్రీనివాస్ మండల క్లస్టర్ ఆఫీసర్ దామోదర్ తెలిపారు. మండలంలో ఏడు మేజర్ 13 మైనర్ ట్యాంకులకు ఎన్నికలు నిర్వహించామని, అన్ని నీటి సంఘాల ఎన్నికల్లో మేజర్లు, పేషెంట్ వైస్ ప్రెసిడెంట్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. మేజర్ నీటి సంఘాల ప్రెసిడెంట్‌గా ఎన్నిక కాబడిన వారు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నిక నందు 17వ తారీఖున జగ్గంపేట కార్యనిర్వహణ ఇంజనీర్ కార్యాలయం ముందు పాల్గొనవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులకు మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు, టిడిపి సీనియర్ నాయకులు పరిమిబాబు, చిట్టిబాబు, జాస్తి వసంత్ అభినందనలు తెలిపారు.

తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకలో మంత్రి సుభాష్

విశాలాంధ్ర - అమలాపురం : దేశంలో తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన స్వర్గీయ నందమూరి తారక రామారావు భావితరాలకు ఆదర్శనీయుడని, ఆయనను స్మరించుకోవడం ఆనందకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. చలన చిత్ర నటుడిగా జీవితాన్ని ప్రారంభించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఎన్టీఆర్ వజ్రోత్సవాలు(డైమండ్ జూబ్లీ) వేడుకలు రామ చంద్ర పురంలో మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ అందరి గుండెల్లో ఉంటారని గుర్తు చేశారు. పేదవారే నా దేవుళ్ళు..సమాజమే నాదేవాలయం అంటూ కాషాయ వస్త్రాలు ధరించి ప్రజా క్షేమం కోసం దీక్ష పూనారని గుర్తు చేశారు. తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా అంటూ 1982లో తెలుగు దేశం పార్టీ స్థాపించి రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించారన్నారు. రాజకీయాలకు వన్నె తెచ్చి తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని భారత దేశానికి చాటి చెప్పారన్నారు. నటసార్వభౌమ్య బిరుదుతో సుమారు 330 పైగా సినిమాల్లో, బహు భాషల్లో నటించి మెప్పించారని మంత్రి సుభాష్ కొనియాడారు. కూటమి సీనియర్ నాయకులు, మంత్రి సుభాస్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో పార్టీ పెట్టిన అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎన్నికై రికార్డు సృష్టించారని అన్నారు. ఈ సందర్భంగా గొప్ప నటుడను, రాజకీయ వేత్తను స్మరించుకోవడం చాలా ఆనందకరమని, ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటికీ అదే విలువలతో పేదల పక్షాన పనిచేస్తుందని వాసంశెట్టి సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

వైద్య విజ్ఞాన పరిశోధనలకు దేహదానం

విశాలాంధ్ర - కాకినాడ : లయన్స్ క్లబ్ కాకినాడ-మైత్రి నలుగురు సభ్యులు తమ మరణాంతరం తమ దేహాలను రంగరాయ మెడికల్ కాలేజీ అనాటమీ విభాగమునకు వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం అందచేస్తామని అందుకు సంబంధించి అంగీకార పత్రాలను రంగరాయ కాలేజీ పిన్సిపాల్, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డిఎస్విఎల్ నరశింహంకి అందచేశారు. ఈ సందర్భంగా నరశింహం మాట్లాడుతూ వైద్య విద్య పరిశోధనలకు దేహదానం ఎంతో అవసరమని, ప్రతీ 25 మంది విద్యార్థులు విద్యనభ్యసించడానికి, పరి శోధనలు చేయడానికి ఒక దేహం అవసరమని ఆయన అన్నారు. దేహదానంపై అవగాహన కల్పించుకుని ముందుకు వచ్చిన దాతలు అభినందనీయులని, ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన లయన్స్ క్లబ్ కాకినాడ-మైత్రి సభ్యులకు, బాడీ డొనేషన్ చైర్మన్ డాక్టర్ బాదం బాలకృష్ణకు అభినందనలు తెలిపారు. బాదం బాలకృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మూడు వందలకు మందికి పైగా ప్రమాణం చేశారని, అందులో 18మంది వారి కుటుంబ సభ్యులు మరణించిన వారి దేహాలను ఆర్ఎంసికి ఇచ్చారని తెలిపారు. ఎ వెంకటలక్ష్మి, కె మంగతాయారు, పివిఎల్ మల్లీశ్వరి, సూర్య వాణిలు అందించారు. కేఎల్ నరసింహారావు, కే కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రమణ కుటుంబానికి మురళిరాజు పరామర్శ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళి రాజు మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించారు. ప్రత్తి పాడులో మాజీ ఎంపీటీసీ పత్రి రమణ కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే గండేపల్లి మండలం ఉప్పలపాడులో చిన్న శంకర్ల పూడి ఎంపిటిసి పిల్ల చిన్న మావయ్య ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వల దొరబాబు, బొల్లు నాగేశ్వరరావు, మాగపు శివ, బొల్లు సత్యాలు పాల్గొన్నారు.

17న సీజీఎం వార్షికోత్సవ ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - పెద్దాపురం : ఈ నెల 17వ తేదీన నిర్వహించే క్రిష్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్ (సీజీఎం) వార్షికోత్సవ వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకుడు నంగిన శామ్యూల్ సుదీప్ అన్నారు. మండలంలోని తిరుపతి క్రీస్తు శాంతి ప్రార్ధనా మందిరంలో శనివారం క్రీస్తు శాంతి ప్రార్ధనా మందిరం వ్యవస్థాపకులు నంగిన సత్యానందం, శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సుదీప్ మాట్లా డుతూ సేవా పరిచర్యను ప్రారంభించి 12వ వార్షికోత్సవం జరుపుకోవడం జరుగుతుంద న్నారు. ఆంధ్రా, ఒడిశా, ఛత్తీస్ ఘడ్, కర్నాటక, తెలంగాణా రాష్ట్రాల పరిధిలో సుమారు రెండు వేలకు పైగా ఏజెన్సీ తండాల్లో నిరుపేదలకు వైద్య, వస్త్ర, దానం చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. 17వ తేదీన నిర్వహించే సీజీఎం వార్షికోత్సవ వేడుకల్లో కృష్ణాజిల్లా పెదలంక హోలీ టీం డైరెక్టర్ జాన్మంగాచార్యులు దైవ ప్రసంగాన్ని అందిస్తారన్నారు. క్రిస్మస్ వేడుకలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అనంతరం ఆయా క్రిస్మస్ వేడుకల కరపత్రాలను వారు ఆవిష్కరించారు.

డ్వాక్రా వివోఏ మంగాదేవి మృతి

పని ఒత్తిడే కారణం అంటున్న వివో ఏలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : పల్లంకుర్రు గ్రామంలో డ్వాక్రా వివో ఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్)గా పని చేస్తున్న డెక్కల మంగాదేవి శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆమెకు భర్త ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే ఆమె ఉద్యోగరీత్యా పని ఒత్తిడి ఎక్కువైన కారణంగా గుండెపోటుతో మృతి చెందినట్టు బంధువులు, వివో ఏలు ఆరోపిస్తున్నారు. దాదాపు 12 రకాల ఇంటింటా సర్వేలతో పని భారం ఎక్కువై మానసిక వత్తిళ్లతో బాధపడుతున్నామని, దీనికి తోడు అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని వారు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల కాలంలో శ్రీనిధి నెలవారి అప్పుల వసూళ్లు తమకు అప్పగించారని, అప్పులు తీసుకున్న సభ్యులు ప్రతినెలా సక్రమంగా చెల్లించకున్నా తమని అప్పు బకాయిలు కట్టాలంటూ సంబంధిత అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వారు వాపోతున్నారు. శ్రీనిధి నెలవారి వాయిదాల సొమ్మును నగదు రూపంలో తీసుకోవడం వల్ల సకాలంలో జమ ఇవ్వక, సొమ్ములు ఎక్కడికి పోతున్నాయో తెలియటం లేదని, అప్పులు ఓవర్ డ్యూ కారణంగా తాము బలి అవుతున్నామని విఓఏలు ఆవేదన చెందుతున్నారు. ఈ మేరకు మండలంలోని వివోఏలు తమ సమస్యపై శనివారం ఉదయం రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధికారులకు కూడా సోమవారం వినతి పత్రాలు అందజేస్తా మని వారు తెలిపారు. వివో ఏలు కె కనకదుర్గ, జి రుక్మిణి దేవి, మంగా దేవి, కృష్ణకుమారి, కమలాదేవితో మరో 30 మంది పాల్గొన్నారు.

తిరుపతి శృంగార వల్లభుడి
దర్శనానికి బారులు తీరిన భక్తులు

- శనివారం ఒక్కరోజే స్వామి వారికి రూ. 2.42 లక్షల ఆదాయం

విశాలాంధ్ర-పెద్దాపురం : మండలంలోని తొలి తిరుపతి స్వయంభూ శంగార వల్లభుడి ఆలయానికి శనివారం భక్తులు బారులు తీరారు. ఆలయ ఈఓ వడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందుల తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు స్వామి వారిని పూలమాలికలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని వివిధ సేవల టిక్కెట్లు, అన్నదానం, కేశ ఖండన ద్వారా స్వామి వారికి రూ. 2,42,700లు ఆదాయం సమకూరినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 12 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోగా నాలుగు వేల మంది భక్తులకు ప్రసాద వితరణ అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, గ్రామ సర్పంచ్ మొయిళ్ల కష్ణమూర్తి, మొయిళ్ల రాయన్న, ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అనంతపల్లి వద్ద జాతీయ రహదారిపై ప్రమాదం

విశాలాంధ్ర - నల్లజర్ల : నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామ శివారున జాతీయ్య రహదారి పై శనివారం తెల్లవారుజామున ప్రవైట్ ట్రావెల్స్ బస్సు శ్రీ కీర్తన సాయి పేరు గల బస్సు విజయ నగరం నుండి హైద్రాబాద్‌కు 42మంది ప్రయా ణికులతో వెళ్తుతుండగా అనంతపల్లి వద్దకు వచ్చేసరికి వెనుకనుండి వ్యాన్ డ్రైవర్ మద్యం మత్తులో వాహనం అటు ఇటు డ్రైవ్ చేస్తున్నాడు ఆ వహనం బస్సు మీదకి వస్తుందని బస్సు డ్రైవర్ తన కుడి ప్రక్కన వున్న మిర్రర్‌లో చూడగా అది మీదకి వస్తున్నాడని తపించిబోయి డివైడర్ ను ఢీకొంది ఈ ఘటనలో ప్రయాణికులు ఎవరికీ ఏ ప్రమాదం జరగలేదు అందరుఊపిరి పీల్చుకున్నారు నల్లజర్ల పోలీస్ వారు ప్రయాణికులే అందర్నీ మరొక బస్సులో గమ్యస్థానానికి పంపించారు.

ఘనంగా హనుమద్వ్రత వార్షిక మహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-వీరవాసరం: జిల్లాలో ప్రసిద్ధి చెందిన నందమూరుగరువు శ్రీరామ భక్తాంజనేయ స్వామి 59వ హనుమద్వ్రత వార్షిక మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వార్షిక మహోత్సవాలు సందర్భంగా స్వామివారి ఆలయాన్ని పచ్చి పూలతో అలంకరించారు. పదమూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో పౌరాణిక నాటకాలు, సినీ మ్యూజికల్ కచేరీలు ప్రదర్శించనున్నారు. ఈ నెల 25వ తేదీ వరకూ సాగే ఉత్సవాలు ఆఖరి రోజు అన్న సంతర్పణతో ముగుస్తాయి. స్వామి వారిని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనే యులు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామోత్సవాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామోత్సవంలో స్వామి వారిని వివిధ కళా బృందాలతో ఊరేగింపుగా నందమూరి గరువు నుంచి వీరవాసరం మీదుగా శృంగవృక్షం వరకూ ఊరేగించారు. ఉత్సవాల్లో దొంగతనాలు అరికట్టేందుకు వీరవాసరం ఎస్సై ఎం.రాజ్ కుమార్ సూచనల మేరకు నిర్వాహకులు 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో భద్రతా ఏర్పాట్లను సీఐ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు పర్యవేక్షిస్తున్నారు.

ఘనంగా మందిర ప్రతిష్ఠ ఆరాధన

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలోని అల్లూరి సీతారామ రాజు నగర్‌లో షాలేము మినిస్ట్రీస్ అధ్యక్షులు జి. జ్ఞాన్ రాజు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రార్ధన మందిరాన్ని ఇంటింట సువార్త దండయాత్ర అధ్యక్షులు సిహెచ్ జాన్ బాబు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు కురసం నిరీక్షణరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల్లో శాంతి, సమదానాలు నింపడానికి యేసు క్రీస్తు ప్రభువు ఈ భూమిపై జన్మించారని, ప్రతి ఒక్కరూ తోటి వారితో ప్రేమగా నడుచుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సిహెచ్ రవికుమార్, తిమోతి, చిన్నారావు, రమేష్, ప్రసన్న కుమార్, ఆకుల, ఇస్రాయేలు, యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

త్రాసు పామును పట్టుకున్న స్నేక్ క్యాచర్ వర్మ

విశాలాంధ్ర-కాట్రేనికోన: కాట్రేనికోనమెయిన్ రోడ్‌లో గల కార్తికేయ ఆసుపత్రిలో శనివారం గోధుమ త్రాసు పాము హల్‌చల్ చేసింది. ఆసుపత్రి లోపల కిటికీలో ఉన్న వలలో చిక్కిన పామును చూసి ఆసుపత్రి సిబ్బంది బెంబేలు చెందారు. దానితో చుట్టు పక్కల వారు భయభ్రాంతులకు చెందారు. భీమనపల్లికి చెందిన స్నేక్ కేచర్ గణేష్ వర్మకు సమాచారం అందించడంతో పామును బంధించుకొని తీసుకెళ్ళారు. పాము వయస్సు సుమారు 15 సం॥ రాలు ఉంటుందని, అడవిప్రాంతంలో ఒదిలి పెడతానని వర్మ తెలిపారు. దీంతో భయం పోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

దుర్గాడ శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామంలో శ్రీ పంచాయతన సమేత శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం మార్గశీర్ష పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు శ్రీసూక్త, దుర్గాసూక్త విధానముతో పంచామృతాలతో అభిషేకాలు చేసి సౌభాగ్య స్త్రీలచే అమ్మవారికి లలితా సహస్రనామ కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. ఆలయ సేవాసభ్యులు పర్యవేక్షణ చేశారు.